## కాంచీపురం నారాయణి సిల్క్ షోరూంను ప్రారంభించిన నటి అనసూయ



**కాకినాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** కాకినాడ మెయిన్ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన కాంచీపురం నారాయణి సిల్క్ షోరూమ్ సినీ నటి అనసూయ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్లో అనసూయ రాక సందర్భంగా సందడి నెలకొంది. షోరూమ్ ప్రారంభించిన ఆమె అంతా తిరిగి చీరలను పరిశీలించారు. పండుగలకు, పెళ్లి, ఇతర శుభకార్యాలకు సరసమైన ధరలలో నారాయణి వస్త్రాలను అందిస్తుందన్నారు. పట్టు, సిల్క్ చీరలు నారాయణిలో వివిధ రకాలలో ఉన్నాయని ఆమె చెప్పారు. ఇక కార్యక్రమంలో నారాయణి సిల్క్స్ షోరూం యాజమానులు కేశవ గుప్తా, సురేష్, ఉదయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ఏర్పాటు పరిశీలించిన మండల అధికారులు



**విస్సన్నపేట,జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రభుత్వ కార్యాలయాలకు సోలార్ ఏర్పాటు ప్రక్రియలో భాగంగా డిప్యూటీ సీఎం కే పవన్ కళ్యాణ్ ఆదేశాలతో విసన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయానికి సోలార్ యూనిట్ బిగించడం జరిగింది. మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి ఎంపీడీవో చిన్న రాట్నాలు ఎస్ఐ అర్జున్ రాజులకు పర్యవేక్షించిన సమయంలో ఈవో హరికృష్ణ కుమార్ సంబంధిత సమాచారాన్ని తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**విస్సన్నపేట,జూన్ 5 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాత కుంట్ల మారేమండ కలగర గ్రామాలలో డిప్యూటీ ఎంపీడీవోలు శివకుమార్ రామమోహన్ సచివాలయ సిబ్బంది ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. వారు నిర్వహించిన గ్రామ సభల పర్యావరణం గురించి అవగాహన కల్పించి అనంతరం మొక్కలు నాటారు.

## 8న బహిరంగ వేలం..



**గుడ్లవల్లేరు,జూన్ 5 (వార్తాప్రభ) :** మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో భక్తులు సమర్పించిన ధాన్యం మరియు మినుములు అమ్మకమునకు సోమవారం ఉదయం 11 గశీటల నుండి దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ ఈడే మోహన్ గారు మరియు సభ్యులు, డిపార్టుమెంటు అధికారులు సమక్షములో ఆలయ మండపములో బహిరంగ వేలంపాట జరుపబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు శుక్రవారం తెలిపారు.

## అధికారులు వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించాలి




**తిరువూరు,జూన్ 5 (వార్తాప్రభ) :** తిరువూరు రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ ఏ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా స్నేహపూరిక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అధికారులతో ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే కార్యాలయం ఏర్పాటు చేసిన వివిధ శాఖల ఫిర్యాదు సేకరణ స్టాల్స్ ను పరిశీలించారు అనంతరం ఆర్డిఓ ఛాంబర్ లో ఆర్డీవో కుమార్ తో కలిసి ప్రజల నుండి వచ్చిన వినతి పత్రాలను స్వీకరించి తక్షణమే ఎవరెవరు ఏ సమస్యల పైన ఇచ్చిన వినతి పత్రాలపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కొలకపూడి ఈ ప్రజా సమస్య పరిష్కార వేదికకు మండల శాఖ అధికారులందరూ పాల్గొన్నారు భారీగా తరలివచ్చిన ప్రజలు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనేది ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా పనిచేస్తుంది ప్రతి ఒక్క అధికారి ప్రజా సమస్యల పరిష్కరించడంలో ముందుండాలి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు

## ప్రతి ఒక్కరం ఒక్క మొక్క నాటుదాం పర్యావరణాన్ని రక్షించుకుందాం





**విస్సన్నపేట,జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5వ తేదీన మనమందరం జరుపుకుంటామని ప్రకృతిని రక్షించేందుకు చర్యలు చేపట్టే లక్ష్యంగా ప్రతి ఒక్కరం మొక్కలు నాటతోపాటు అందరికీ అవగాహన కల్పించాలని గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన గ్రామ సభకు హాజరైన అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి,ఎస్ ఐ అర్జునరాజు తదితరులు పాల్గొన్నారు. మానవ సంబంధాలు మరియు పర్యావరణం యొక్క సమతుల్యతను కాపాడటానికి 1972 సంవత్సరంలో స్టాక్ హోమ్ సదస్సులో ఐక్యరాజ్యసమితి దీనిని స్థాపించింది భూమిని ప్రకృతిని పరిరక్షించుకోవడం మన ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేయడానికి ఇది ఒక ముఖ్య వేదికగా నిలిచింది అన్నారు . గ్లోబల్ వార్మింగ్ కాలుష్యం ప్లాస్టిక్ వాడకం నిరోధించటం, అడవుల పెంచటం వంటి కీలక అంశాలపై ప్రపంచవ్యాప్తంగా విస్తృత ప్రచారం జరుగుతుందని ప్రభుత్వాలు స్వచ్ఛంద సేవా సంస్థలు పాఠశాలలు మరియు సామాన్య ప్రజలు మొక్కలు నాటడం ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమంలో పాల్గొనటమే కాకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతీయకుండా జీవవైవిధ్యాన్ని కాపాడడంతో పాటు భవిష్యత్తు తరాలకు బాటలు వేసేందుకు ప్రతి ఒక్కరశీ నడుం కట్టాలన్నారు. 19 73 సంవత్సరంలో మొదటిసారిగా నిర్వహించబడిన కార్యక్రమంలో సముద్ర కాలుష్యం అధిక జనాభా గ్లోబల్ వార్మింగ్ సుస్థిర అభివృద్ధి వంటి పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడానికి ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేదిక అయిందని ఈ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం 143 దేశాలు పాల్గొంటారని తెలియజేశారు. మనం నేడు నాటిన మొక్కలు భవిష్యత్తు కాలంలో మహా వృక్షాలే భావితరాలకు వాతావరణం లోని కార్బన్డయాక్సైడ్ ను పిలుచుకొని ఆక్సిజన్ ను మానవాళికి అందించేందుకు మనం శ్రీకారం చుట్టిన వాళ్ళం అవుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ కుమార్ పాల్గొన్నారు. నరసాపురంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో లు రామ మోహన్ శివప్రసాదు గ్రామ కార్యదర్శి స్వాతి తదితరులు పాల్గొన్నారు. పలు ప్రదేశాలలో మొక్కలు నాటారు

## వెన్నుపోటుకు రెండేళ్లు"కూటమి వైఫల్యాలపై కిర్లంపూడి మండలంలో వైఎస్సార్సీపీ నిరసన గళం




**కిర్లంపూడి,జూన్ 5 (వార్తాప్రభ) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, జగ్గంపేట నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట నరసింహం ఆదేశాల మేరకు చేపట్టిన. "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం జగ్గంపేట నియోజకవర్గంలోని కిర్లంపూడి మండలంలో నిరసన కార్యక్రమాలు హోరెత్తాయి. ఈ నిరసన కార్యక్రమాల్లో వైఎస్సార్సీపీ యువ నాయకులు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జూన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీరాంజీ ముఖ్య అతిథిగా పాల్గొని, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా తోట శ్రీరాంజీ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఆశ చూపిన "సూపర్ సిక్స్" హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. యువత, మహిళలు, రైతులు మరియు సమాజంలోని అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేయడం వల్ల రాష్ట్ర ప్రజల్లో తీవ్ర నిరాశ, అసహనం నెలకొన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట ను తప్పడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రజల సంక్షేమం కోసం, వారికి ఇచ్చిన హామీల అమలు కోసం, అలాగే నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ఇసుక, మట్టి, ఇంకా వివిధ రకాల మాఫియా గురించి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, తోట శ్రీరాంజీ స్పష్టం చేశారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రకటించిన భవిష్యత్ కార్యాచరణను క్షేత్రస్థాయిలో విజయ వంతం చేయాలని, ప్రజల పక్షాన నిలబడాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కిర్లంపూడి మెయిన్ రోడ్డు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చిన, అనంతరం జరిగిన ఈ కార్యక్రమాల్లో, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ విభా గాల అనుబంధ కమిటీల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పలువురు ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, సంక్షేమ పథకాల బాధితులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు చెట్లే ఆధారం

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రామచంద్రపురంలో సైకిల్ ర్యాలీ
- పాల్గొన్న కూటమి పార్టీ సీనియర్ నాయకులు, వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు పద్మావతి



**రామచంద్రపురం,జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రామచంద్రపురంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా రాజగోపాల్ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. మానవ మనుగడకు చెట్లు ప్రధాన ఆధారమని, స్వచ్ఛమైన గాలి, సమృద్ధిగా వర్షాలు, పర్యావరణ సమతుల్యత చెట్ల ద్వారానే సాధ్యమవుతాయని పేర్కొన్నారు. అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు ప్రపంచానికి సవాళ్లుగా మారుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఇంధన వినియోగాన్ని తగ్గించడంతో పాటు వాయు కాలుష్యాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. సాధ్యమైనంత వరకు రోజువారీ జీవితంలో సైకిళ్ల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, నీటి వనరులను కాపాడాలని, పరిశుభ్రమైన పరిసరాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. నియోజకవర్గం పరిశీలకురాలు మజ్జి పద్మావతి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ఒక రోజు కార్యక్రమం కాదని, నిరంతర బాధ్యతగా భావించి భవిష్యత్ తరాలకు హరితమైన భూమిని అందించాలని అన్నారు. ఈ సైకిల్ ర్యాలీలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, పట్టణ మహిళ అధ్యక్షురాలు వజ్రపు రాజేశ్వరి, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

## రానా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

- కానుమోలు శాఖా గ్రంధాలయము నందు వేసవి శిక్షణ తరగతులు







**హనుమాన్ జంక్షన్,జూన్ 5 (వార్తాప్రభ) :** రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ ఆధ్వర్యంలో కానుమోలు గ్రామంలో జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హై స్కూల్ విద్యార్థులతో కలిసి జామ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుంకర సాంబశివ రాయల్ మాట్లాడుతూ మనం నాటిన మొక్కలు మహామానులై మనకు నీడ, భూమిని సారవంతంగా ఉంచేందుకు, జల వనరుల సంరక్షణకు తోడ్పడతాయి అని, ప్రతి మనిషి తన నిత్య జీవితంలో ని ముఖ్యమైన రోజులు గుర్తు పెట్టుకుని మొక్కలు నాటి సంరక్షించాలని విద్యార్థులు కు వివరించారు. అనంతరం వేసవి శిక్షణా తరగతుల నిర్వహణలో భాగంగా కానుమోలు శాఖా గ్రంధాలయము నందు మొక్కలు నటించి, నీటి పొదుపు ఇంకుడు గుంటల ప్రాముఖ్యత వివరించి మొక్కల పెంపకం పై అవగాహన కల్పించారు. గ్రంధ పాలకుడు విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. కంప్యూటర్ పై శిక్షణ ఇప్పించారు. గత 40 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ నేటితో ముగియనుందని ఎప్పుడు వరకు జరిగిన ప్రోగ్రామ్నో విజేతలకు జూన్ ఆరో తేదీన బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని గ్రంధ పాలకుడు ఎస్ రహీం తెలిపారు.

## మసీదు ముందు ఉద్రత పరిస్థితులు





**తిరువూరు,జూన్ 5 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ కౌన్సిలర్ హుస్సేన్ పెద్ద కోడలు తమ బంధువులతో మసీదు వద్దకు వచ్చి తనకు న్యాయం చేయాలని రోడ్డుపై బైటాయించింది ఆమె మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తన భర్త వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని వేధింపులకు గురి చేస్తున్నాడు నన్ను వేధిస్తున్నాడు ఈ విషయంపై మా మామగారు అయిన హుస్సేన్ కి ఎన్నోసార్లు చెప్పిన తన కొడుక్కి బుద్ధి చెప్పకుండా నా కొడుకు ఇష్టం వచ్చినట్లుగా చేసుకుంటాడు నీవు ఏం చేస్తావో చేసుకో అంటూ నన్ను బెదిరిస్తూ నీకు 50 వేల రూపాయలు ఇస్తా నా కొడుకుని విడిచిపెట్టి వెళ్ళిపో అంటూ నన్ను బెదిరిస్తున్నాడని ఆమె వాపోయింది

## వ్యవహరించే బిఎల్ఓ లను సస్పెండ్ చేస్తా....

–హెచ్చరించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**పెడన,జూన్ 5 (వార్తాప్రభ) :** ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ ఆషామాషీగా తీసుకుంటున్నారని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తానని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బిఎల్ఓ లను హెచ్చరించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నియోజకవర్గ కేంద్రమైన పెడనలోని మున్సిపల్ కార్యాలయంలోనీ కమిషనర్ ఛాంబర్ లో బూతు స్థాయి అధికారులతో (బిఎల్. ఓ లు) సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ ప్రస్తుతం పెడన మున్సిపాలిటీ పరిధిలో కేవలం 66 శాతం ఓటర్ల జాబితా మ్యాపింగ్ అయిందని కనీసం 95 శాతానికి వెంటనే చేరుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పెడన మున్సిపాలిటీలో కేవలం 9 మంది బి ఎల్ ఓ లు మాత్రమే కొంత మ్యాపింగ్ పనులు చేశారని 21 మంది ఒకటి కూడా చేయలేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. అసలు బిఎల్వోలు నోటీసులు ఇవ్వడం గాని ఎన్యుమరేషన్ పత్రాలు ఇవ్వడం గానీ ప్రయత్నం చేసినట్లుగా కూడా కనబడుట లేదన్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే బి ఎల్ ఓ లను సస్పెండ్ చేయక తప్పదని ఉద్యోగాలు పోతాయని హెచ్చరించారు ఎన్నికలలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ( ఎస్ ఐ ఆర్) కు చాలా ముఖ్యమైనదన్నారు. అప్పగించిన విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కలెక్టర్ గా తాను బి ఎల్ ఓ లతో ప్రత్యేకించి టెలికాన్ఫెరెన్స్ నిర్వహించినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడం సహించరానిదన్నారు. కలెక్టర్ సూచనలు ఖాతరు చేయరా అని గట్టిగా ప్రశ్నించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం ఆర్డిఓ ఎన్నికల ఈఆర్వో సాంబశివరావు పెడన మున్సిపల్ కమిషనర్ ఏ ఈ ఆర్ వో కొండయ్య పెడన తహసిల్దారు వహీదా పలువురు బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి: సత్యప్రసాద్




**కాకినాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కనీసం ఒక మొక్కను నాటాలని ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు ప్రాంతీయ కోఆర్డినేటర్ సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్లో స్నాప్ సొసైటీ మరియు బయోడైవర్సిటీ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్నాప్ సొసైటీ అధ్యక్షుడు శ్యామ్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎదురవుతున్న భయంకర వాతావరణ మార్పులకు చెట్ల కొరత కూడా ఒక ప్రధాన కారణమని పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో అనివార్య పరిస్థితుల్లో చెట్లను నరికివేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, దీని ప్రభావం వాతావరణ మార్పుల రూపంలో కనిపిస్తోందని అన్నారు. గత ఏడాది ఏబీసీ సెంటర్లో నాటిన మొక్కలు ప్రస్తుతం బాగా పెరిగి వీధి కుక్కలకు నీడను అందిస్తుండటం సంతోషకరమని సత్యప్రసాద్ తెలిపారు. భవిష్యత్తులో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరిన్ని మొక్కలు నాటేందుకు ప్రతిపాదనలు సమర్పించినట్లు వెల్లడించారు.అలాగే సాంబమూర్తి నగర్లోని మున్సిపల్ పార్కును అభివృద్ధి చేసే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్నాప్ సొసైటీ సభ్యులు, జంతు ప్రేమికులు, పర్యావరణ ప్రేమికులు, ఏబీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బేడీ ఆంజనేయస్వామి దేవస్థానం వార్షికోత్సవాలు...





**గుడ్లవల్లేరు,జూన్ 5 (వార్తాప్రభ) :** డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ బేడీ ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవాలు ఈ ఏడాది రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు. అధిక మాసం కావటంతో ఈ ఏడాది తొలి విడతగా వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే రెండో విడత జులై మూడు, నాలుగో తేదీల్లో ఈ వార్షికోత్సవాలు తిరిగి జరుగుతాయని చెప్పారు. అలాగే శనివారం సాయంత్రం విశ్వక్సేనారాధన, అంకురార్పణ పూజలు నిర్వహిస్తారు. ఏదో తేదీన విశ్వక్సేనారాధన, విశేష మహా శాంతి హోమం, అష్టోత్తర కలశాభిషేకం, తమలపాకులతో విశేష సహస్రనామార్చన, అనంతరం పల్లకీసేవ నిర్వహిస్తారని తెలిపారు. ఈనెల 23, 24 తేదీల్లో డోకిపర్రు మహాక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ 11వ వార్షికోత్సవాలు జరుగుతాయన్నారు. 30వ తేదీన ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పీవీ కృష్ణారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీనివాస కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ప్రైమరీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం!!

● రామగుండంలో 8 ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలు
● ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియామకం ● జూన్ 9 వరకు దరఖాస్తుల స్వీకరణ ● ఎంఈఓ జింక మల్లేష్




పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి) రామగుండం మండలంలోని 8 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియా మకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి జింక మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని పి.కె.రామయ్య కాలనీ, మల్కాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పోస్టుల కోసం ఎన్‌టీపీసీ జడ్‌పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులకు, మార్కండేయ కాలనీ, మల్లిఖార్జున్‌నగర్, గాంధీ పార్క్, విద్యుత్‌నగర్, రామగుండం, ఆటోనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పోస్టుల కోసం గాంధీ పార్క్ జడ్‌పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టులకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హతతో పాటు ఆధార్ కార్డు ద్వారా స్థానిక నివాస ధ్రువీకరణ కలిగి ఉండాలని, ఆయా పోస్టులకు ఏడో తరగతి ఉత్తీర్ణతతో పాటు స్థానిక నివాస ధ్రువీకరణ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ సాయంత్రం లోపు సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభమవుతున్న ప్రీ-ప్రైమరీ తరగతుల నిర్వహణకు ఈ నియామకాలు కీలకంగా మారనున్నాయని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

**- శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**





శేరిలింగంపల్లి,జూన్ 5 (వార్తాప్రభ):ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల హుడా కాలనీలోని విశ్వామిత్ర పార్కులో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో సీఎంసీ కమిషనర్ సృజన, అడిషనల్ కమిషనర్ సుభద్ర, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి,డీసీ సేవా ఇస్లావత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో చెట్ల పెంపకం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం వంటి చర్యలు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూబీడీ అధికారులు విక్రమ్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పీఈటి సంఘ నూతన అధ్యక్షుడు నక్క నాగరాజుకు ఘన సన్మానం



కూకట్ పల్లి జూన్ 5(వార్తాప్రభ): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమం నాగోల్ లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, గంధం రాములు, తెలంగాణ టి.పి.యు.ఎస్. ప్రెసిడెంట్ అజయ్ కార్తీక్, ట్రాస్మా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు నాగరాజు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ స్టేట్ పి.ఈ.టి వైస్ ప్రెసిడెంట్‌గా విశేష సేవలందించిన నక్క నాగరాజును సంస్థ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నక్క నాగరాజును ప్రముఖులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు పాల్గొని నక్క నాగరాజుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నక్క నాగరాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంస్థ నాయకత్వానికి, సహచర సభ్యులకు, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడగా, నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా నక్క నాగరాజు నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## పశువులను అక్రమ రవాణా చేస్తున్న ముఠాను అరెస్టు చేసిన పోలీసులు



భద్రాద్రి-కొత్తగూడెం జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)సుజాతనగర్, పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సుజాతనగర్ ఎస్ఐ, రమాదేవి శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు.

**సంఘటన వివరాలు:** టేకులపల్లి మండలం నుండి సుజాతనగర్ వైపు అనుమానాస్పదంగా వస్తున్న అశోక్ లేలాండ్ మినీ ట్రక్కు (నెంబర్: ౧+29౹1053) పోలీసులు నిలిపి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా, పశువులను అత్యంత క్రూరంగా కట్టేసి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. రెండు ఆవు దూడలు, రెండు కోడె దూడలు మరియు ఒక దున్నపోతును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రవాణాకు ఉపయోగించిన అశోక్ లేలాండ్ మినీ ట్రక్కును సీజ్ చేశారు.

**నిందితుల వివరాలు:**

1) బత్తుల శ్రీను: లక్ష్మీపురం, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా.
2)?మాదాసు శ్రీను : గుడిబండ గ్రామం, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా (డ్రైవర్). 3) సేవియా R/o టేకులపల్లి.నిందితులు టేకులపల్లి ప్రాంతంలో బ్రోకర్ సేవ్య సహాయంతో పశువులను తక్కువ ధరకు రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా, కోదాడ సంతలో ఎక్కువ ధరకు విక్రయించడానికి అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడ్డారని సుజాతనగర్ ఎస్ ఐ రమాదేవి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

# ఎన్‌టీపీసీలో గ్రీన్ స్టెప్.. గ్రీన్ ఫ్యూచర్!!

● హరిత విప్లవం ఒక్క రోజులో నాటిన 1300 మొక్కలు ● ప్రకృతే భవిష్యత్, నేడు మొక్క రేపటి జీవం గ్రీన్ టుడే.. బెట్టర్ టుమారో ● ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత






పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)భూమి మనకు ఇచ్చిన అమూల్యమైన వరం. ప్రకృతి మన జీవితానికి ప్రాణాధారం. ఆ పచ్చదనాన్ని కాపాడాలనే సంకల్పంతో ఎన్‌టీపీసీ రామగుండం మరియు తెలంగాణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, అసోసియేషన్ ప్రతినిధులు, జీఈఎం చిన్నారులు, కాంట్రాక్ట్ కార్మికులు ఒకే వేదికపై చేరి ప్రకృతితో తమ అనుబంధాన్ని మరోసారి చాటిచెప్పారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ అవగాహన ర్యాలీ సందేశాలతో మార్మోగింది. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక రోజు నిర్వహించే కార్యక్రమం కాదు, అది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి అని అన్నారు. మనం నేడు నాటిన ప్రతి మొక్క రేపటి తరాలకు అందించే అమూల్యమైన కానుక. ప్రకృతిని కాపాడడం ద్వారా మాత్రమే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుంది అని తెలిపారు. పచ్చదనాన్ని పెంపొందించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించడం మనందరి సామాజిక బాధ్యత అని ఎన్టీపీసీ రామగుండం మరియు తెలంగాణ ఎల్లప్పుడూ పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, హరిత భవిష్యత్ నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తుంది అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయడం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రకృతికి తమ బాధ్యతను గుర్తు చేసుకున్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యంతో స్థానిక వ్యాపారులకు క్లాత్ బ్యాగులు పంపిణీ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. పచ్చని భవిష్యత్తుకు పునాది వేస్తూ టౌన్‌షిప్‌లో 200 మొక్కలను నాటగా, తెలంగాణ సీహెచ్‌పీ కోల్ భవన్‌లో మరో 100 మొక్కలు నాటారు. తెలంగాణ యాష్ డైక్ వద్ద మియావాకి విధానంలో 1000 మొక్కలతో సరికొత్త అరణ్య సృష్టికి శ్రీకారం చుట్టారు. వేగంగా ఎదిగి స్వయం సమృద్ధిగా మారే ఈ మియావాకి అడవి ప్రకృతి పునరుద్ధరణకు ప్రతీకగా నిలవనుంది. మొత్తం 1300 మొక్కల నాటకం ద్వారా పచ్చదనానికి ఎన్‌టీపీసీ తన అంకితభావాన్ని మరోసారి నిరూపించింది. ప్రకృతిని కాపాడితేనే మనుగడ సురక్షితమనే సందేశంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# టెక్‌తో టఫ్ పోలీసింగ్..!!

● దర్యాప్తు నైపుణ్యాల పెంపునకు ప్రత్యేక శిక్షణ ● డిజిటల్ ట్రాక్.. క్రైమ్‌కు షాక్ ● సైబర్, ఫోరెన్సిక్ అంశాలపై అవగాహన ● టెక్నాలజీపై పట్టు అవసరం ● స్మార్ట్ ఇన్వెస్టిగేషన్‌దే భవిష్యత్ ● అడిషనల్ డీసీపీ అడ్మిన్ కే.శ్రీనివాస్



పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 5 (వార్తాప్రభ ప్రతినిధి) రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పోలీసు అధికారుల దర్యాప్తు నైపుణ్యాలను మరింత మెరుగుపరచేందుకు శుక్రవారం ప్రత్యేక సాంకేతిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అడిషనల్ డీసీపీ(అడ్మిన్) కే. శ్రీనివాస్ అధ్యక్షతన పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన సీఐలు, ఎస్సైలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. నేరాల స్వరూపం రోజురోజుకూ మారుతున్న నేపథ్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి కేసులను వేగంగా ఛేదించేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. "టెక్ టీమ్ వర్టికల్" అంశంపై నిర్వహించిన ఈ శిక్షణలో సైబర్ నేరాల దర్యాప్తు, డిజిటల్ సాక్ష్యాల సేకరణ, ఫోరెన్సిక్ ఆధారాల పరిరక్షణ, తాజా చట్టాలు, న్యాయపరమైన మార్పులపై అధికారులకు అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, సీసీటీవీ ఫుటేజీలను శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించడం, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా నేరాలను గుర్తించడం వంటి అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు. అదనంగా నాణ్యమైన చార్జిషీట్ల తయారీ, కోర్టుల్లో బలమైన సాక్ష్యాధారాల సమర్పణ, డేటా నిర్వహణ, సైబర్ భద్రత, డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థల వినియోగంపై కూడా సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించినప్పుడే ఆధునిక నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోగలమని తెలిపారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడంతో పాటు నిందితులకు కోర్టుల్లో తగిన శిక్షలు పడేలా దర్యాప్తు ప్రమాణాలు పెంచడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. సాంకేతికత ఆధారిత పోలీసింగ్ ద్వారా ప్రజల భద్రత, పారదర్శక దర్యాప్తు, సమర్థవంతమైన సేవలందింపు మరింత బలోపేతం అవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ పోలీసు వ్యవస్థను మరింత ఆధునికంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ కు ఎమ్మెల్యే గాంధీ తదితరుల ఘన సత్కారం.

**జూన్ 20న ముఖ్యమంత్రి రేవంత్ శేరిలింగంపల్లి రాక పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



శేరిలింగంపల్లి,జూన్ 5 (వార్తాప్రభ):ఈ నెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు మియాపూర్ వెజిటేబుల్ మార్కెట్ ఆవరణలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లపై మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆరెకపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలు,సభా ప్రాంగణ ఏర్పాట్లు,ప్రజల రాకపోకల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుంచి ప్రజలు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి పర్యటనతో నియోజకవర్గ అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని,ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం మారబోయిన రఘునాథ్ యాదవ్ తెలంగాణ యాదవ ఫెడరేషన్ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం




విజయవాడ,జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో విజయవాడలోని చల్లపల్లివారి వీధిలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత సంఘటనా మంత్రి రచ్చ శ్రీనివాస్ గారు, ప్రాంత మహిళా ప్రముఖ్ శ్రీపావని మాట్లాడుతూ, గాలి, నీరు, భూమి మరియు జీవరాశుల సమాహారమే పర్యావరణమని తెలిపారు. ప్రస్తుతం మానవ కార్యకలాపాల వల్ల కాలుష్యం పెరిగి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, జీవకోటి మనుగడకు మరియు భావితరాల భవిష్యత్తు కోసం పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ద్వారా జీవవైవిధ్యం, పరిశుభ్రమైన వాతావరణం మరియు ప్రకృతి సమతుల్యతను కాపాడవచ్చని వారు వివరించారు. స్వచ్ఛమైన గాలి, త్రాగునీరు, ఆహారం వంటి మానవుని ప్రాథమిక అవసరాలు ప్రకృతి నుంచే లభిస్తాయని, భూతాపం, వాతావరణ మార్పులు మరియు ప్రకృతి విపత్తుల తీవ్రతను తగ్గించడంలో పర్యావరణ సంరక్షణ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణ కోసం పలు చట్టాలు, విధానాలను అమలు చేస్తున్నాయని, ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ చట్టం -- 1986 ద్వారా పర్యావరణ సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించబడిందని వారు పేర్కొన్నారు. చివరగా, "మనం పర్యావరణాన్ని కాపాడితే, అది మనల్ని కాపాడుతుంది" అనే సందేశంతో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి పచ్చటి, స్వచ్ఛమైన మరియు సురక్షితమైన భూమిని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ చీ= జిల్లా మహిళా ప్రముఖ్ లీలకుమారి, గుంటూరు జిల్లా మహిళా ప్రముఖ్ రాజ్యలక్ష్మి, కృష్ణా జిల్లా మహిళా ప్రముఖ్ మాధవీలత, కమలకుమారి, శిరీష, శైలజ, రాజకుమారి, బలరామ శర్మ, డా. భవాని శంకర్ గార్లు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్

## కోలేటి బర్త్‌డే సేవా కార్యక్రమాల సందడి!!

● ఘనంగా అన్నదానం ● ప్రజాసేవలో దామోదర్ ఆదర్శం
● శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య అతిథులు






పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 5 (వార్తాప్రభ ప్రతినిధి) రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ కార్యదర్శి కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తబిత ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం, కేక్ కటింగ్ నిర్వహించగా, ముఖ్య అతిథులుగా రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కోలేటి సోదరులు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలోని అమ్మ పరివార్‌లో నిరుపేదలకు అన్నదానం చేశారు. అతిథులు మాట్లాడుతూ, కోలేటి దామోదర్ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ప్రజా సేవలో ఆయన చేసిన కృషి, పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది అని, సమాజ సేవను తన జీవిత లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతున్న దామోదర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నాను అని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు అన్వేష్, రామగుండం పట్టణ మహిళా సోదరీమణులు, 26వ డివిజన్ కార్పొరేటర్ సారయ్య నాయక్, మాడిశెట్టి రవీందర్, సబ్బు శంకర్, ముత్యాల శంకర్, గుజరాత్ రామకృష్ణ, జాపతి శ్రీనివాస్, వెంకటేష్, నిఖిల్, అరవింద్, సాగర్, సాయి చరణ్, అక్షిత్, వినయ్ తదితరులు పాల్గొని దామోదర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిరక్షణ కోసం ప్రజా ఉద్యమాలే శరణ్యం.

**మార్క్సిస్టు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) గాదగోని రవి పిలుపు**






శేరిలింగంపల్లి,జూన్ 5 (వార్తాప్రభ) :కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక,కార్పొరేట్ అను కూల ఆర్థిక విధానాలకు నిరసనగా మార్క్సిస్టు కమ్యూ నిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో భారీ ప్రదర్శన నిర్వహించారు. బాగ్ లింగంపల్లిలోని ఓంకార్ భవన్ నుంచి వీఎస్టీ,అంబేద్కర్ కాలేజీ, సుందరయ్య పార్క్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజలపై భారాలు మోపుతోందని ఆరోపించారు. మోదీ పాలనలో నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు పెరిగాయని, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించిందని విమర్శించారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు జూన్ 2 నుంచి 8 వరకు దేశవ్యాప్తంగా ప్రచార,ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలే మార్గమని పేర్కొంటూ,జూన్ 8న కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించి రాష్ట్రపతికి వినతిపత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ నాయకులు మోర్తాల చందర్‌రావు, నర్ల చంద్రశేఖర్, కుంభం సుకన్య,రాష్ట్ర నాయకులు ఎం.అరుణ్‌కుమార్, మాదం తిరుపతి, మైదంశెట్టి రమేష్, తాండ్ర కళావతి,పల్లె మురళి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బీజేపీ కోటా లేనట్లే... జనసేనకు లక్కీ చాన్స్ !

ఏపీలో టీడీపీ కూటమి తాజాగా సమావేశం అయి రాష్ట్రం నుంచి ఖాళీ అవుతున్న నాలుగు రాజ్య సభ సీట్లను ఏ విధంగా సర్దుబాటు చేసుకోవాలన్నది సమీక్షించింది. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో జరిగిన ఈ భేటీలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ పల్లా శ్రీనివాస్. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో ఏపీ నుంచి ఖాళీ అయ్యే నాలుగింటిలో మూడు తెలుగుదేశం పార్టీ ఒకటి జనసేన పంచుకోవడానికి నిర్ణయించారు అని తెలుస్తోంది. బీజేపీకి ఈ దఫా చాన్స్ లేనట్లే అని చెబుతున్నారు. ఇక ఏపీలో ఏ పదవులు అయినా దామాషా పద్ధతిలో పంచుకుంటున్నారు. కూటమిలో పెద్దన్న అయిన టీడీపీ సింహ భాగం తీసుకుంటే తరువాత ప్లేస్ లో జనసేన ఉంటోంది. బీజేపీకి మూడవ అవకాశం దక్కుతోంది. అయితే రాజ్యసభ సీట్ల విషయం తీసుకుంటే 2024 నుంచి 2029 మధ్యలో పన్నెండు దాకా ఖాళీ అయితే అందులో బీజేపీ వాటాగా ఇప్పటికే రెండు సీట్లు ఇచ్చేశారు. ఆ విధంగా ఆర్ క్రిష్ణయ్య, గోదావరి జిల్లాల నుంచి ఒక నేత ఎన్నికయ్యారు. ఇదే సమయంలో టీడీపీ గతంలో రెండు తీసుకుంది. ఇపుడు మూడు తీసుకుంటోంది. ఇప్పటిదాకా ఒక్క చాన్స్ కూడా దక్కని జనసేనకు తొలిసారి ఒక సీటు ఇస్తున్నారు. రానున్న కాలంలో ఇదే ఫార్ములా ప్రకారం సీట్లను కేటాయిస్తారు అని అంటున్నారు. ఈ లెక్కన జనసేనకు రాజ్యసభ సీట్లు వస్తాయని బీజేపీ వాటా కోటా పూర్తి అయినట్లే అని అంటున్నారు. జనసేనకు మరో రెండు సీట్లు : మొత్తంగా 2029 ఎన్నికల ముందు దాకా జరిగే రాజ్య సభ ఎన్నికల్లో లభించే సీట్లలో మరో రెండు జనసేనకు దక్కుతాయని అంటున్నారు. ఆ మిగిలిన సీట్లు టీడీపీకి వస్తాయని అంటున్నారు. అంటే ఈ టెర్మ్ లో బీజేపీకి రాజ్యసభ సీట్లు ఏపీ నుంచి దక్కేది ఉండదని తెలుస్తోంది. 2028లో చూస్తే మరో నాలుగు సీట్లు ఖాళీ అవుతాయని అంటున్నారు. ఆ సీట్ల విషయంలోనూ జనసేన టీడీపీకే షేరింగ్ ఉంటుందని అంటున్నారు. ఆశావహులు దీలా ఇక ఏపీ నుంచి బీజేపీ తరఫున రాజ్యసభ కోటాలో పెద్దల సభకు వెళ్లాలని అనుకుంటున్న వారికి నిరాశ కలిగినట్లే అంటున్నారు. అందులో మాజీ ముఖ్యమంత్రి ఒకరితో పాటు కీలక నేతలు ఉన్నారని చెబుతున్నారు. ఇక తమిళనాడు నుంచి అన్నామలైకి ఏపీ కోటాలో సీటు దక్కుతుందని ప్రచారం సాగినా అది కూడా ఉత్తిదే అని తేలిపోయింది. బీజేపీ సైతం ఏపీ విషయంలో పెద్దగా ఒత్తిడి చేయదలచుకోలేదని అంటున్నారు. దాంతో టీడీపీ నుంచి ఈసారి ముగ్గురు రాజ్యసభకు నామినేట్ అవుతారని అంటున్నారు జనసేన అభ్యర్ధి ఎవరో తేలాల్సి ఉంది. ఈ నెల 8న రాజ్యసభకు నామినేషన్లు దాఖలు చేసేందుకు గడువు పూర్తి అవుతుంది. ఏపీ నుంచి నలుగురు మాత్రమే పోటీ పడితే వారంతా ఏకగ్రీవంగా నెగ్గినట్లుగా ఈ నెల 11న ప్రకటిస్తారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 63వ డివిజన్ ఉడా కాలనీ మెయిన్ రోడ్డులో, 58వ డివిజన్ అమెరికన్ హాస్పిటల్ పక్కన ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ:– ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలను భాగస్వాములను చేస్తూ ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటి, దానిని సంరక్షించే బాధ్యతను ఇంటి యజమానులకే అప్పగించే విధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో చేపడుతున్నామని అన్నారు. మొక్క నాటడం మాత్రమే కాకుండా, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు కాపాడుకోవడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్రమవుతున్న ఎండల పరిస్థితులను ఎదుర్కోవాలంటే మొక్కల పెంపకమే శాశ్వత పరిష్కారమని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని, కొండ ప్రాంతాలు, ఖాళీ స్థలాలు, కాలనీలు, ప్రభుత్వ కార్యాలయాలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటుతున్నామని తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రజలు ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వచ్చి మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ, ఉష్ణోగ్రతల నియంత్రణ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి ఉదయశ్రీ, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి ఎస్ కే గౌసియా,మాజీ కార్పొరేటర్ పైడి తులసి, 63వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు లాభవైకుంఠం, డివిజన్ ఇన్‌చార్జ్ మోత్కూరి కాసిమ్, బెజ్జం జైపాల్, చక్రవర్తి, డివిజన్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలో మొక్కలు నాటే కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగర పరిధిలోని మూడు నియోజకవర్గాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని భవానిపురంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు.

## అమ్మకు ఒక మొక్క,పుట్టిన బిడ్డ పేరుతో మూడు మొక్కలు

# నినాదంతో బీజేపీ అడుగులు

### 10 లక్షల తాటి టెంకెలు నాటే లక్ష్యం తో ఉన్న రాష్ట్ర బీజేపీ







**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ పర్యావరణం దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా భారతీయజనతాపార్టీ జాతీయ అధ్యక్షులు నితీన్ నబీన్ మరియు ప్రధాని నరేంద్ర మోదిగారి పిలుపు మేరకు శుక్ర వారం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో విజయవాడ అజిత్ సింగ్ నగర్ మండలం 30వ డివిజన్ లోని ట్రెండ్ సెట్ మాల్ వద్ద అమ్మ పేరు తో ఒక మొక్కను నాటిన బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ తదనంతరం మాధవ్ మీడియాతో మాట్లాడుతూ..భారతీయ సంస్కృతి, వేదాలు పర్యావరణ పరిరక్షణకు మార్గదర్శకాలని, ప్రకృతి–మానవ సంబంధాన్ని వేల ఏళ్ల క్రితమే మన ఋషులు గుర్తించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంట్లో ఒక శిశువు జన్మిస్తే ఆ జీవికి అవసరమైన ఆక్సిజన్ కోసం మూడు మొక్కలు నాటాలని వేదాలు సూచించాయని తెలిపారు. అధర్వణ వేదంలోని 'పృథ్వీ సూక్తం' భూమి పరిరక్షణ, వృక్షాల ప్రాధాన్యాన్ని వివరిస్తుందని చెప్పారు. రావి, తులసి వంటి దేవతా వృక్షాలు పర్యావరణ సమతుల్యతకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన లి"ఏక్ పేడ్ మా కే నామ్"లి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ స్వీకరించాలని కోరారు. తల్లిని ప్రేమించినట్లే మొక్కను ప్రేమించి సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విదేశీ జాతి మొక్కలైన లికోనో కార్పస్‌లి సాగును ఆంధ్రప్రదేశ్‌లో నిషేధించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మొక్కలు భూగర్భ జలాలు, స్థానిక జీవవైవిధ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో లి10 లక్షల తాటి చెట్ల నాటే మహా ఉద్యమాన్నిలి చేపట్టనున్నట్లు ప్రకటించారు. శ్రీకాకుళం నుంచి తడ వరకు తీరప్రాంతం, నదీ తీరాలు, చెరువు గట్ల వెంట పెద్ద ఎత్తున తాటి మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో లక్ష తాటి టెంకలను సేకరించి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా తాటి చెట్టును రాష్ట్ర వృక్షంగా ప్రకటించాలని, తాటి ఆధారిత పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించాలని, ప్రత్యేక లిపామ్ బోర్డులి ఏర్పాటు చేయాలని, తాటి చెట్లను నరకడాన్ని నేరంగా పరిగణించేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సన్నారెడ్డి దయాకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,షేక్ బాజి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి,పనతాల సురేష్ బిజెపి రాష్ట్ర ఎస్ సీ మోర్చా అధ్యక్షులు,మరియు బిజెపి సీనియర్ నాయకులు భగవాన్ జీ,మువ్వల సుబ్బయ్య,కరినాగలక్ష్మి,చిగురుపాటి లక్ష్మి,చారుగుడి శివ లలిత,పియూష్ దేశాయ్ ,లాకా వెంగళరావు ,కోలపల్లి గణేష్,పిట్టల గోవిందు,బొమ్మదేవర రత్నకుమారి,తూములూరి కృష్ణ చైతన్య,రామకృష్ణ,గోపాల కృష్ణ,పుల్లర్ కాట్ దిలీప్,ఎమ్ వి కే పద్మజా,సర్వసిద్ధి రాజు,నామిశెట్టి వెంకట్,గొట్టిముక్కల రమేష్ రాజు,రాజేష్,రాజ శేఖర్,దామోదర్,వీరబాబు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భక్తుల జనం

### వేసవి ఎండల్లోనూ కల్పించిన చల్లని సౌకర్యాలపై సర్వత్రా హర్షం





**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు శుక్రవారం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వేసవి సెలవుల నేపథ్యంలో ఈరోజు 10 గంటల నుండి భక్తుల రాక విపరీతంగా పెరిగింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రద్దీ అత్యంత భారీగా పెరగడంతో, సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులు ఉదయం 10.30 గంటల నుండి అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల వరకు అన్ని రకాల వీఐపీ (వి ఐ పి) దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు. దీనివల్ల క్యూ లైన్లలోని సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం అత్యంత వేగంగా, సులభంగా లభించింది. కొత్త నీటి సరఫరా విధానానికి విశేష స్పందన:ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయ ఈఓ (ఈ ఓ) సీనా నాయక్ ఒకరోజు ముందుగానే భక్తుల రద్దీ విషయమై ప్రణాళికలు రచించినారు. క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తుల వద్దకే నేరుగా సరికొత్త మొబైల్ వాటర్ క్యాన్ల (సంచార నీటి డబ్బాల) ద్వారా చల్లని తాగునీటిని అందించారు. ఎండలో అలసిపోయిన తమకు లైన్లలోనే నీరు అందించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. దీనితో పాటు ఆలయ పరిసరాల్లో నిరంతరాయంగా ఉచిత ప్రసాదం, అన్నదానం విరివిగా పంపిణీ చేశారు. భక్తుల సేవలో పాలకమండలి, అధికారులు కూడా పాల్గొన్నారు.:మధ్యాహ్నం ఎండ వేడిమి తీవ్రమవ్వడంతో 2 గంటల తర్వాత భక్తుల రద్దీ క్రమంగా తగ్గింది.

# ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకుని సంరక్షించాలి

### విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం కృష్ణలంకలోని ఏపీఎస్ఆర్ఎం పాఠశాలలో నిర్వహించిన హరితాంధ్ర కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యానచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "×అంజూఅతీవస ఎఎ చీఫ్‌బతీవ టశీతీ జశ్రీఅఫ్‌వ టశీతీ శీబతీ టబ్‌బతీవ" అనే ప్రపంచ పర్యావరణ దినోత్సవం–2026 థీమ్‌కు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా హరితాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు విజయవాడ నగరంలో 47 వేల మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించడం అంతకంటే ముఖ్యమని కమిషనర్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపై చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను దత్తత తీసుకుని దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, పాఠశాలల సమన్వయంతో విద్యార్థులకు మొక్కల పెంపకం అలవాటుగా మారే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 200 మొక్కలను విద్యార్థుల ద్వారా దత్తత తీసుకునే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. హరితాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో 25 వేల మొక్కలను నాటనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. నగరాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కె . షమ్మీ, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) కె.చంద్రశేఖర్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) కె. చంద్రశేఖర్, ఏ పి యస్ ఆర్ యం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వీఎంసీ అధికారులు, యస్ ఎన్ జీ ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎంసీ ఛైర్మన్ డాక్టర్ నందకిషోర్ ను అభినందించిన గుంటూరు ఐఎంఏ శాఖ



**గుంటూరు టౌన్ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ పదవికి ఇటీవల జరిగిన ఎన్నికలలో గెలుపొందిన డాక్టర్ గార్లపాటి నందకిషోర్ కు ఐఎంఏ గుంటూరు శాఖ అభినందనలు తెలిపింది. గుంటూరు ఐఎంఏ శాఖలో సభ్యునిగా ప్రస్థానం ప్రారంభించి ,అంచెలంచెలుగా ఎదిగి ఐఎంఏ రాష్ట్ర శాఖ కార్యదర్శిగా ,రాష్ట్ర అధ్యక్షులుగా సేవలు అందించిన డాక్టర్ నందకిషోర్ ఇప్పుడు ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ గా ఎన్నిక కావటం తమకెంతో గర్వకారణం, స్ఫూర్తిదాయకమని పేర్కొంది. ఈ సందర్భంగా ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్ , ఉపాధ్యక్షులు డాక్టర్ మోపర్తి శివప్రసాద్ ,కార్యదర్శి డాక్టర్ బి. సాయికృష్ణ ,సంయుక్త కార్యదర్శి డాక్టర్ సిహెచ్. శ్రీనివాసరెడ్డి ,స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ డి. అమర్ తదితరులు గుంటూరులోని డాక్టర్ నందకిషోర్ నివాసంలో కలిసి పుష్పగుచ్ఛంతో, శాలువాతో సత్కరించారు .గతంలో సంయుక్త ఆంధ్రప్రదేశ్ లో గుంటూరు ఐఎంఏ శాఖకు చెందిన డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు 10 సంవత్సరాలు పాటు చైర్మన్ గా ,డాక్టర్ నాగేళ్ల కిషోర్ వైస్ చైర్మన్ పనిచేశారు .దాదాపు 20 సంవత్సరాల తర్వాత మళ్లీ గుంటూరు ఐఎంఎ శాఖకు చెందిన డాక్టర్ గార్లపాటి నందకిషోర్ ఇటీవల జరిగిన ఎన్నికలలో గెలుపొందటం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా తనకు అభినందనలు తెలిపిన వారితో డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ప్రతిష్టను మెరుగుపరిచేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు.

## శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అభిషేకం కళ్యాణం



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రవణా నక్షత్రం సందర్భంగా శుక్రవారం ఉదయం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కి అభిషేకాలు కళ్యాణం నిర్వహించామని శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, సహాయ అర్చకులు చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ తెలిపారు, శుక్రవారం మిల్క్ ప్రాజెక్ట్ భీమన వారి పేటలో వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో అభిషేక కార్యక్రమాలు స్వామివారి కళ్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రాత:కాలంలో ఉదయం ఏడు గంటల నుండి స్వామి వార్లకు పంచామృత అభిషేకం, కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు, అనంతరం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, దాత నాగోతి అప్పారావు, శ్రీమతి లక్ష్మి, దంపతులచే మధ్యాహ్నం సమయంలో స్వామివారి కళ్యాణ అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు , ఈరోజు స్వామివారి అన్న ప్రసాద వితరణ దాత నాగోతి అప్పారావు, ధర్మపత్ని లక్ష్మి దంపతులచే నిర్వహించామని తెలిపారు, ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో నిర్వహించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### ఎన్డీఏ కూటమి మాజీ కార్పొరేటర్లు, కూటమి నేతలు..



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మొక్కల పెంపకంతో కాలుష్యాన్ని నియంత్రించవచ్చునని పర్యావరణాన్ని పరిరక్షించడం మన అందరి బాధ్యతని ఎన్డీఏ కూటమి మాజీ కార్పొరేటర్లు , మరియు కూటమి నేతలు అన్నారు.. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని భవానిపురం ఎన్డీఏ కార్యాలయం ఆవరణ మరియు పరిసర ప్రాంతాలలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి మాజీ కార్పొరేటర్లు , కూటమి నేతలు మరియు సుజనా మిత్రా కోఆర్డినేటర్లతో కలిసి మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా పలువురు కూటమి నేతలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు.. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి వద్ద ప్రతి ఒక్కరూ ఒక మొక్కనైనా నాటాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మరుపిళ్ల రాజేష్ , అత్తలూరి ఆదిలక్ష్మీ పెదబాబు, మహాదేవు అప్పాజీరావు , మహ్మద్ అబ్దుల్ ఖాదర్, కూటమి నేతలు కొప్పుల అరుణశ్రీ, బొమ్ము గోవింద లక్ష్మీ,కామ దేవరాజ్, కొప్పుల గంగాధర్ రెడ్డి,పీవీ చిన సుబ్బయ్య, దుర్భేసుల హుస్సేన్, రెడ్డిపల్లి రాజు, బొల్లేపల్లి కోటేశ్వరరావు, పచ్చవ మల్లికార్జునరావు, చౌక్కా నరేష్, ధనాల కోటేశ్వరరావు,పార్క్ సూపర్వైజర్ గరే రమణ, పార్కు సిబ్బంది పాల్గొన్నారు.

## మలేరియా మాసోత్సవ అవగాహన ర్యాలీ



**సంగం జూన్ 05 (వార్తాప్రభ ప్రతినిధి)** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అశోక్ ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్లలోని పాత వస్తువులు ఖాళీ టైర్లు సీసాలు పూల కుండీలు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా వారానికి ఒకసారి శుభ్రం చేయాలని తెలిపారు. అలాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. దోమల కాటుకు గురికాకుండా దోమతెరలు వినియోగించాలని అధిక జ్వరం తలనొప్పి కండరాల నొప్పులు వాంతులు లేదా తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. మండల వ్యాప్తంగా జూన్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు మలేరియా మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దల మాటలు సద్ది మూటలు



పెద్దల మాటల్లో
వారు చూపు త్రోవలో
మేలు దాగుంటుంది
భవిత బాగుంటుంది
గురువుల గద్దింపులు
వారు చేయు బోధలు
బాగు చేయుబ్రతుకులు
చక్కదిద్దు నడతలు
అభివృద్ధికి బాటలు
పరిమళించు తోటలు
కన్నవారి మాటలు
మమకారపు కోటలు
పెద్ద వారి పలుకులు
చూడ సద్ది మూటలు
తొలకరి చిరు జల్లులు
విరిసిన మరు మల్లెలు
మేలు కోరు మిత్రులు
ఉన్న వారు ధన్యులు
వారు కదా సోదరులు
ఇల శ్రేయోభిలాషులు

**–గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# " సర్ "లోని లోపాలను ఎక్కడ , ఎవరు సరిదిద్దాలి?

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ –స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్– ఎస్. ఐ .ఆర్ (సర్) మూడవ దశ జూన్ నెలలో కొన్ని ఇతర రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలలో ప్రారంభం కాబోతోంది. ఇందులో ఎన్నోదశలప్రక్రియలు ఉన్న, ముఖ్యంగా నెలరోజుల పాటు బూత్ లెవెల్ ఆఫీసర్స్ ( బి ఎల్ ఓ లు) ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ పత్రాలు ఇచ్చి, పూర్తి చేసిన తర్వాత వాటిని స్వీకరించి, ఆ పత్రాలను ఇచ్చిన వారికే ఓటు హక్కు కల్పించడంలో కీలక పాత్ర పోషించబోతున్నారు. గతంలో 2002లో మన సంయుక్త రాష్ట్రంలో జరిగిన ఈ సమగ్ర సవరణను 24 సంవత్సరముల తర్వాత మళ్లీ 2026లో మన తెలుగు రాష్ట్రాలలో జరుగుతోంది. దేశ స్వాతంత్రానంతరం జరుగుతున్న 11వ ఈ సమగ్ర సవరణ ఇటీవల 2025 లో తొలిసారిగా బీహార్ రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందన్న విషయం మనందరికీ తెలిసిందే. ఈ సవరణలో ఆ రాష్ట్రంలో సర్వసాధారణ గుర్తింపు కార్డుగా భావించే ఆధార్ కార్డును అంగీకరించకుండా ఈసీ సూచించిన మొత్తం 11 రకాల కార్డులు , పత్రాలను ఆమోదించి ఓటు హక్కు ను కల్పించడం జరిగింది. 20 సంవత్సరాల వ్యవధిలో ఈసీ ప్రకటించిన గణాంకాల ప్రకారం చనిపోయిన వారు, డూప్లికేట్ ఓటర్లు , వివిధ కారణాలతో రాష్ట్రం పరిధి దాటి వెళ్లి పోయినవారు, ఇంకా అసలు ఆచూకీ తెలియని వారు మొత్తం 68 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడం జరిగింది .ఈ విషయంలో ఈసీ, ప్రతిపక్ష పార్టీల మధ్య పెద్ద యుద్ధమే జరిగింది. రాహుల్ గాంధీ " ఓట్ చోర్ "యాత్ర ,దేశవ్యాప్త ప్రతిపక్షాల నిరసనలు సర్ పై ప్రభావం చూపలేకపోయాయి. రెండో దశలో మరి కొన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జరిగింది. ఈ దశలో పశ్చిమ బెంగాల్ లో జరిగిన రభస ఏ రాష్ట్రంలోనూ జరగలేదు . 90 లక్షలకు పైగా ఓట్లను తొలగించడం జరిగింది. ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా , స్వయంగా రంగంలోకి దిగి ,న్యాయవాది అవతారం ఎత్తి మరీ సుప్రీంకోర్టులో వాదించడం జరిగింది. చివరికి ఈసీ, టిఎంసి, బిజెపిల పరస్పర ఆరోపణలు, దాడులు సుప్రీంకోర్టుకే తలనొప్పి తెప్పించాయి. దేశవ్యాప్తంగా ప్రశాంతి భూషణ్, యోగేంద్ర యాదవ్ వంటి ఎందరో మేధావులు సర్ పై తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించారు. అప్పుడు ఇప్పుడు సంధిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా" సర్" లో చాలా రాష్ట్రాలలో అధికార పక్షం , ప్రతిపక్షాల ఓటర్లను గుర్తించి.. ఆయా రాష్ట్రాలలో రాజకీయ పార్టీల అధికారమే లక్ష్యంగా.. కొందరి ఓటర్లను... కొందరు కావాలనే ఉద్దేశపూర్వకంగా ,అక్రమంగా తొలగించటం జరుగుతుందని ప్రస్తుత ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణల లో వాస్తవం లేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత "సర్" పై అంటే ఈసీ పై నే ఉంది. ఇటీవల సుప్రీంకోర్టు "సర్ "చట్టబద్ధమైనదని ఆ హక్కు ఈసీకి ఉందని తేల్చి చెప్పడం జరిగింది . అయితే పౌరసత్వం నిర్ధారించే అంశం ఈసీది కాదని చెప్పింది. సర్ నిర్వహిస్తున్న సమయంలో పౌరసత్వం విషయంలో సందేహం వస్తే ఆ ఓటర్ల పూర్తి వివరాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించింది . ఈ తీర్పుపై కూడా చర్చలు, వాదోపవాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈసీ మాత్రం తన పని తాను చేసుకుపోతూనే ఉంది . ఇక అసలు విషయానికి వస్తే.. మన రెండు తెలుగు రాష్ట్రాల్లో దేశ సరిహద్దు రాష్ట్రాలైన బీహార్, పశ్చిమ బెంగాల్ లలో లాగా ఎక్కువ మంది అక్రమ వలసదారులు ఉండకపోవచ్చు . అయితే హైదరాబాద్ వంటి నగరాలలో అక్రమ వలసదారులుకొందరు ఉండవచ్చు. ఇటీవల ఉగ్రవాదుల మూలాలు విజయవాడలో గుర్తించాక , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అక్రమవలసదారులు లేరనే నిర్ణయానికి రాలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో సర్ ఓటర్ల జాబితా ప్రక్రియలో లోపాలు ఎక్కడ ఉంటున్నాయి? ఎవరు ,ఎలా సరిదిద్దాలి? అనే అంశంపై చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించాలన్న రాజ్యాంగబద్ధహక్కును ఎలా పరిరక్షించు కోవాలనే అంశంపై దృష్టి సారించాలి . ఇతర రాష్ట్రాల్లోని అనుభవాలను స్వీకరించి ,అధ్యయనం చేసి లోపరహిత ఓటర్ జాబితా తయారు చేయవలసిన కర్తవ్యం ఈసీ, ప్రభుత్వ అధికారుల పైన ఉంటే... అందుకు పూర్తిగా సహకారం అందించవలసిన బాధ్యత ప్రజల పైన, రాజకీయ పార్టీల పైన ఉందన్నది వాస్తవం. ఆ బాధ్యతాయుత, కర్తవ్య నిర్వహణలో భాగంగా ప్రభుత్వ అధికారులతో పాటు ,ఈసీ గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు భాగస్వామ్యం కల్పించింది. ఆ జాతీయ ,రాష్ట్ర పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్ (బి ఎల్ ఏ) లను నియమించుకునే అవకాశం కల్పించింది .అంతేగాక వీరికి ఈసీ, సర్ పై శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతోంది. వీరందరిని ఆయా పోలింగ్ బూత్ ల బిఎల్ ఓ లతో సమన్వయం కావలసిందిగా కోరింది. (అయితే రెండు, మూడు పార్టీలకు తప్ప బిఎల్ఏ లను నియమించుకునే శక్తి, సామర్థ్యాలు ఇతర పార్టీలకు లేవన్నది వాస్తవం.)ఈ సందర్భంలో సర్ ప్రక్రియను ఒకసారి పరిశీలిద్దాం. అది లోక్ సభ నియోజకవర్గం ,అసెంబ్లీ నియోజకవర్గం, మున్సిపల్ కార్పొరేషన్ల డివిజన్, మున్సిపాలిటీ, పంచాయతీల వార్డు లైనా ఎన్నికల కమిషన్ ప్రస్తుత నిబంధనల ప్రకారం ప్రతి 1200 మంది లేదా పరిస్థితులను బట్టి అంతకంటే తక్కువ ఓటర్లకు ఒక పోలింగ్ బూత్ ఉంటుంది. ఎన్నికల వ్యవస్థలో ఈ పోలింగ్ బూత్ కీలక యూనిట్. సాధారణంగాఒక పోలింగ్ బూత్ పరిధిలో సుమారు 400 నుండి 450 గృహాలు లేదా కుటుంబాలు ఉంటాయి . ఈ అన్ని కుటుంబాలను, బిఎల్ఓ లు సందర్శించి తొలి దశలో ఎన్యూమరేషన్ పత్రాలను ఇవ్వడం జరుగుతుంది. ఆ పత్రాలను పూర్తి చేసి, ఈసీ ఆమోదించబడిన 11 ధ్రువీకరణ పత్రాల లో ఏదో ఒక ధ్రువీకరణ పత్రాన్ని జత చేసి మళ్లీ ఇంటి సందర్శనకు వచ్చిన బిఎల్ఓ లకి ఆ పత్రాలను అందించవలసి ఉంటుంది .బిఎల్ ఓ లు ప్రతి ఇంటిని అవసరాన్ని బట్టి మూడు సార్లు సందర్శించాలని ఈ సి పేర్కొంది . జూలై 1 నాటికి 18 సంవత్సరాలు నిండి పోతున్న వారు కూడా ఎన్యుమరేషన్ పత్రం ద్వారా ఓటు హక్కు పొందే అవకాశం కల్పించారు. ఎవరైతే ఆమోదించబడిన ధ్రువీకరణ పత్రాలతో ఎన్యుమరేషన్ పత్రాలను తిరిగి ఇస్తారో...వారికే ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని ఈసి స్పష్టం చేసింది .తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారికి ఆన్ లైన్ లో కూడా సంబంధిత పత్రాలతో ఓటు హక్కును నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. అంతేగాక కుటుంబ యజమాని కూడా వారి తరపున ఎన్యుమరేషన్ పత్రానికి, సంబంధిత ధ్రువీకరణ పత్రాలనుజతచేసి గార్డియన్ గా సంతకం చేసి ఇచ్చే అవకాశం కూడా కల్పించింది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయం ఏమిటంటే చనిపోయిన వారి తరఫున, మరోచోట ఓటు ఉన్న వారి తరఫున ఎన్యుమరేషన్ పత్రాలను పూర్తి చేసి ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇస్తే వారి ఓట్లను గుర్తించి తొలగించడం ఎంతవరకు సాధ్యమన్న విషయాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది . ఇప్పటికే 2002 ఓటర్ జాబితాను 2024 ఓటర్ జాబితాతో మాపింగ్ చేయడం జరిగినది. సర్ ప్రక్రియలో అన్ని కుటుంబాలకు ఎన్యుమరేషన్ పత్రాలను ఇచ్చి ఇప్పటికే ఓటు హక్కు గల వారి పత్రాలను పరిశీలించి, వారి ఓటు హక్కును పరిరక్షించటం ఒక అంశం అయితే.... మరో అంశం చనిపోయిన వారిని తొలగించడం, నియోజకవర్గం పరిధిలోపల చిరునామామారినా, అసలు నియోజకవర్గాలు ,రాష్ట్రాలు మారినా ...అక్కడ,ఇక్కడి అధికారుల సమన్వయంతో అక్కడో ,ఇక్కడో ఓటు హక్కును కల్పించాల్సి ఉంటుంది . ఇదంతా ఒక యాప్ ద్వారా జరుగుతోంది. ఇక్కడే సర్ లో అసలు సమస్య మొదలవుతుంది. ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకోకపోవడం వల్ల డూప్లికేట్ ఓట్లను తొలగించే అవకాశం తగ్గిపోతుంది. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీ(డి. ఎస్. ఈ) ద్వారా కంప్యూటర్లో కొన్ని డూప్లికేట్ ఓట్లను గుర్తించిన, సరైన నిర్ధారణ లేకుండా తొలగించలేకపోతున్నారు. చనిపోయిన వారిని కుటుంబ సభ్యులు చెబితే తప్ప తొలగించే అవకాశం లేదు. కుటుంబ యజమాని ఉద్దేశపూర్వకంగా ఎన్యుయేషన్ పత్రం ఇస్తే తొలగించలేని పరిస్థితి. బి ఎల్ ఓ ఆ వ్యక్తిని చూసి ఓటు హక్కు ఇచ్చే అవకాశాలు ఎంతవరకు ఉన్నాయో ఆలోచించాలి .నిజానికి ఓటర్లు ఎవరైనా, రాజకీయ పార్టీలైన ఎన్నికల ముందు ఓటర్ జాబితాలకు ఇచ్చే ప్రాధాన్యత ఇప్పుడు ఇవ్వరు. ఇప్పుడు ఓటర్ జాబితాలను పరిశీలించి ఓటు హక్కును చూసుకునే వారి సంఖ్య తక్కువగానే ఉంటుంది. ఎన్నికల అప్పుడు మాత్రం ఓటు హక్కు లేకపోతే నానా యాగీ చేయడంమనం చూస్తున్నదే .ప్రతి ఎన్నికల సమయంలో జరుగుతున్న తంతే ఇది .ఎన్నికల సంఘం నిర్వహించిన గత స్పెషల్ సమ్మరీ రివిజన్(ఎస్ఎస్ఆర్) లో అనేక లోపాలు ఉన్నాయి. చనిపోయిన వారిని ఓటర్ లిస్ట్ నుండి తొలగించడంలో బిఎల్ఓ లు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఒక ఓటర్ ను తొలగించాలంటే 2024 ఎన్నికలకు ముందు ఎన్నో నిబంధనలు ఉన్నాయి. తర్వాత వాటిని కొంతమేర సవరించడం జరిగింది. అయితే కారణాలు ఏమైనా ఓటు హక్కు ఒక నియోజకవర్గంలో ఉండి, వేరే నియోజకవర్గంలో ,రాష్ట్రంలో ఉంటున్న వారి సంఖ్య తక్కువేమీ కాదు. అక్కడ కూడా ఓటు హక్కు పొందిన వారు వున్నారు . డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను గుర్తించి వారి డూప్లికేట్ ఓట్లను కొంతవరకు బయటకు తీయడం జరిగింది. మీరు ఎక్కడ ఓటు ఉంచుకోవాలనుకుంటున్నారో తెలుపమని వారికి అప్పుడు నోటీసులు జారీ చేయడం జరిగింది. అందులో కొద్ది మంది మాత్రమే స్పందించారు. మరికొద్దిమంది అసలు స్పందించలేదు. డూప్లికేట్ ఓటర్ ను కచ్చితంగా తొలగించాలి అంటే ఆధార్ కార్డుతో అనుసంధానం ఒకటే మార్గం. అయితే సర్ లో ఆధార కార్డును ఒక గుర్తింపు కార్డుగా మాత్రమే ఉపయోగించాలి గాని, పౌరసత్వం నిర్ధారణ కోసం ఉపయోగించకూడదని... ఆధార్ కార్డు ఉన్నంత మాత్రాన ఓటు హక్కు కల్పించబోమని చెప్పడం కుదరదని సుప్రీం కోర్టు ఆదేశాలు ఉండటంతో ఆధార కార్డు ద్వారా డూప్లికేట్ ఓట్లను తొలగించడంలో కొంత స్తబ్దత ఏర్పడింది . సర్ లో కుటుంబ యజమాని ప్రస్తుతం ఇంట్లో లేని వ్యక్తుల ఎన్యుమరేషన్ పత్రాలను పూర్తి చేసి ఇచ్చే అవకాశం కల్పించారు. తాత్కాలిక ఉద్యోగాలకు, విద్య నిమిత్తం వేరే రాష్ట్రాలకు, దేశాలకు వెళ్లిన వారికి ఇది ఉపకరించవచ్చు. అయితే చనిపోయిన వారి విషయంలో ఇలాంటి ఎన్యుమరేషన్ పత్రాలు ఇవ్వరని గ్యారంటీ ఏమీ లేదు. అంతేకాక కావాలని డూప్లికేట్ ఓట్లను పొందుతే ఫోటోలో తప్పు గుర్తించలేని పరిస్థితి .అడ్రస్ పూర్తిగా మారిపోయి వుంటుంది . పేరు, తండ్రి పేరు కొద్దిపాటి షార్ట్ కట్ లలో పెట్టుకుంటే గుర్తించటం కష్టమవుతుంది. ఈ పరిస్థితులలో చనిపోయిన వారి ఓట్లను, డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించడం అనేది బి ఎల్ ఓ ల, ఈ ఆర్ ఓ ల చిత్తశుద్ధి పైన, రాజకీయ పార్టీలు,వారునియమించే బి ఎల్ ఏ ల పైన, ప్రజల నిజాయితీపైన ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నియమించే బి ఎల్ ఏ లకు అక్కడ ఓటర్లందరూ తెలిసి ఉండే అవకాశం ఉంటుంది. అర్బన్ ఏరియాలో ఆ పరిస్థితి లేదు .నేడు తమ ఇంటి పక్కన ఎవరు ఉంటున్నారో కూడా తెలియని పరిస్థితి నగరాలలో నెలకొని ఉంది .ఈ నేపథ్యంలో అర్బన్ ఏరియాలో డూప్లికేట్ ఓట్లను తొలగించడం కోసం గుర్తింపు కార్డుగా ఆధార్ కార్డు ఉపయోగిస్తే డూప్లికేట్ ఓట్లు తొలగించడం చాలా సులభ తరం అవుతుంది .సుప్రీంకోర్టు ఆధార కార్డును పౌరసత్వ నిర్ధారణకు ఉపయోగించకూడదని చెప్పిందే కానీ ...డూప్లికేట్ ఓట్లను తొలగించటంలో ఉపయోగించ వద్దని చెప్పలేదు. నేడు ఆధార్ కార్డు భారతదేశంలో ,తెలుగు రాష్ట్రాల్లో లేనివారు దాదాపు లేరనే చెప్పాలి .పుట్టిన వెంటనే ఆధార్ కార్డు తీసుకోవడం జరుగుతుంది. ప్రతి చిన్న విషయానికి గుర్తింపు కార్డుగా ఆధార్ కార్డును ఉపయోగించడం జరుగుతుంది. అలాంటప్పుడు ఆధార్ కార్డు లేకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎవరైనా ఉంటారా? పౌరసత్వం విషయం పక్కన పెడితే డూప్లికేట్ ఓటర్ల తొలగింపులో ఆధార కార్డు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. ఎవరైనా ఆధార కార్డు ఉన్నచోటే ఓటు హక్కును కూడా కలిగి ఉండటం మంచిది. ఒకవేళ ఆధార్ కార్డు ఒక అడ్రస్ లో ఉండి, ఓటు హక్కు ఇంకొక అడ్రస్ లో ఉంటే ఆధార కార్డు అడ్రస్ ను త్వరితగతిన సులభంగా మార్చుకునే అవకాశం కల్పించాలి. దీంతో అనేక సమస్యలు పరిష్కారం అవుతాయి. అప్పుడు మాత్రమే ఓటర్ల జాబితా ప్రక్షాళన అనేది బాగా జరుగుతుంది. బిఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లిన సమయంలో ఎంక్వయిరీ చేసి, వారి ఇచ్చినటువంటి ఎన్యుమరేషన్ పత్రాలను ధ్రువీకరించుకొని ఓటు హక్కును కల్పించాలి. వాటిని పరిశీలించే అధికారం, అవకాశం ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీల ఏజెంట్లకు కూడా ఇచ్చింది . బి ఎల్ ఓ లు , అన్నిరాజకీయ పార్టీల బిఎల్ఏలు ఒక ఇంటికి వెళ్ళినప్పుడు ఎన్యుమరేషన్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి ఓటు హక్కు కల్పించినట్లయితే ఓటరు జాబితా నూటికి నూరు శాతం ప్రక్షాళన అవుతుంది .జూలై 1 తర్వాత 18 ఏళ్ళ నిండిన వ్యక్తులకు ఓటు హక్కు పొందే అవకాశం ఫామ్–6 ద్వారా ఎలాగూ ఉంది .ఇది నిరంతరం ఎన్నికలతో సంబంధం లేకుండా జరిగే ప్రక్రియ .ఏది ఏమైనా ఓటర్ జాబితా ప్రక్షాళనలో బిఎల్ ఓ లు,వారి పై అధికారులు, బిఎల్ఏలు ,రాజకీయ పార్టీలు ప్రజలు నిష్పక్షపాతంగా, నిజాయితీగా వ్యవహరించినట్లయితే ఓటరు జాబితా పూర్తిగా ప్రక్షాళన అవుతుంది. అప్పుడే "సర్" లక్ష్యం నూటికి నూరు శాతం నెరవేరుతుంది .



**–డాక్టర్ టి .సేవకుమార్**

రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆమ్ ఆద్మీ పార్టీ ,ఆంధ్ర ప్రదేశ్

## పవన్ అక్కల గాంధీ ఘన స్వాగతం కళ్యాణ్‌కు ఘన స్వాగతం



**ఇబ్రహీంపట్నం, జూన్ 05 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మైలవరం నియోజకవర్గంలోని మూలపాడు గ్రామానికి విచ్చేసిన ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు జనసేన శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఆత్మీయంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామమోహన్ రావు (గాంధీ) ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి అభివాదం చేశారు. జనసేన జెండాలు, నినాదాలతో మూలపాడు గ్రామ పరిసరాలు సందడిగా మారాయి. పవన్ కళ్యాణ్ రాకతో కార్యకర్తల్లో, అభిమానుల్లో విశేష ఉత్సాహం నెలకొంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన పవన్ కళ్యాణ్‌కు పర్యటన సందర్భంగా గాంధీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

## పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట జూన్ 5 (వార్తప్రభ )** అమరావతిలోని శాసనసభ భవనంలో శుక్రవారం నిర్వహించిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (గనులు), రెవెన్యూ (ఎండోమెంట్స్) శాఖల పనితీరు, కాగ్ నివేదికలలో ప్రస్తావించిన అంశాలు, గతంలో చేసిన సిఫార్సుల అమలు పురోగతిపై విస్తృతంగా చర్చించారు. గనులు మరియు భూగర్భశాఖ పనితీరుపై నిర్వహించిన పనితీరు ఆడిట్ నివేదికలో పేర్కొన్న అంశాలపై శాఖ అధికారులను కమిటీ సభ్యులు వివరణ కోరారు. ప్రభుత్వ ఆదాయ వనరుల పరిరక్షణ, ఖనిజ సంపద వినియోగంలో పారదర్శకత, ప్రజా ధన వినియోగంలో బాధ్యతాయుత వ్యవహారం ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఎండోమెంట్స్ శాఖకు సంబంధించిన ఆలయాల నిర్వహణ, దేవాదాయ భూముల పరిరక్షణ, ఆదాయ వనరుల నిర్వహణ, ఆడిట్ నివేదికల్లో గుర్తించిన లోపాల సవరణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఆలయ ఆస్తుల సంరక్షణతో పాటు భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలపై కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీవీఆర్ హైస్కూల్‌లో ఘనంగా "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :,(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వానికి నమ్మకం, అభివృద్ధి, పేదల సంక్షేమం తో కూడిన విజయవంతమైన 12 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయజనతా పార్టీ గవర్నర్‌పేట మండల కమిటీ ఆధ్వర్యంలో గవర్నర్‌పేటలోని సీవీఆర్ ప్రభుత్వ మునిసిపల్ హైస్కూల్ ప్రాంగణంలో "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఆంధ్రప్రదేశ్ సంస్థాగత ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్ జీ హాజరై మొక్కలు నాటారు. గౌరవ అతిథులుగా బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి షేక్ బాజీ, బీజేపీ ఆంధ్రప్రదేశ్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతాల సురేష్, 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ డివిజన్ జనసేన అధ్యక్షులు సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం కేవలం ఒక రోజు కార్యక్రమం కాదని, భూమి భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి పౌరుడు తీసుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేసే ఉద్యమమని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల తగ్గుదల, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి సమస్యలను ఎదుర్కోవాలంటే విస్తృత స్థాయిలో వృక్షారోహణ చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ప్రారంభించిన "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం తల్లిపట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తపరుస్తూ పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చే మహత్తర సంకల్పమని వారు వివరించారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతికి సేవ చేయడంతో పాటు భావితరాలకు పచ్చని భారతదేశాన్ని అందించవచ్చని తెలిపారు. మోదీ ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి, హరిత భారత్ నిర్మాణం, స్వచ్ఛ భారత్, అమృత్ సరోవర్, నమామి గంగే వంటి అనేక కార్యక్రమాల ద్వారా దేశాన్ని సుస్థిర అభివృద్ధి దిశగా నడిపించిందని నాయకులు పేర్కొన్నారు. "సేవ, సుశాసన్, గరీబ్ కళ్యాణ్" అనే లక్ష్యాలతో సాగిన ఈ 12 సంవత్సరాల పాలన దేశ అభివృద్ధికి కొత్త దిశను చూపిందన్నారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ గవర్నర్‌పేట మండల అధ్యక్షులు ప్రవీణ్ జైన్ రాంకా సమన్వయం చేయగా... పర్యావరణ దినోత్సవ ఇన్‌చార్జ్ పోతుల సాంబశివరావు, "మోదీ ప్రభుత్వం 12 సంవత్సరాలు" కార్యక్రమాల కన్వీనర్ రాయుడు శ్రీనివాస్ , సహ–కన్వీనర్ వెంకటరమణ, కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో కొల్లపల్లి గణేష్ , పిట్టల గోవింద్ , హేమంత్ జైన్ తదితరులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించేందుకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం అనంతరం పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఒక మొక్క -- ఒక తల్లి పేరు -- ఒక పచ్చని భవిష్యత్తు అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాలి

**అమ్మ పేరుతో మొక్క కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



**ఇబ్రహీంపట్నం, జూన్ 05 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకృతిపట్ల తన నిబద్ధతను మరోసారి చాటిచెప్పారు. 'అమ్మ పేరుతో మొక్క' కార్యక్రమంలో భాగంగా మూలపాడు బటర్‌ఫ్లై పార్క్‌లో తన తల్లి అంజనా దేవి పేరుతో 'తెల్ల పొణికి' మొక్కను నాటి ప్రత్యేక సందేశం ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా యువత ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**తల్లి పేరుతో మొక్క. ప్రకృతికి అంకితం** పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ స్వయంగా మొక్క నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కొండపల్లి బొమ్మల తయారీలో కీలకంగా ఉపయోగించే 'తెల్ల పొణికి' మొక్కల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సాంప్రదాయ కళలను, ప్రకృతి సంపదను పరిరక్షించడం సమాజ బాధ్యత అని అన్నారు.

**విద్యార్థులతో కలిసి 1,000 మొక్కలు** డిప్యూటీ సీఎం సమక్షంలో విద్యార్థులు ఏకకాలంలో వెయ్యి అంకుడు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించిన పవన్ కళ్యాణ్, పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.

## మహిళల హక్కులు - చట్టాలుపై అవగాహన

**చేజర్ల ఎస్సీ కాలనీలో సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలు**



**చేజర్ల జూన్ 05 (వార్తాప్రభ)** చేజర్ల ఎస్సీ కాలనీ లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు ప్రీ–మారిటల్ కౌన్సిలింగ్ పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు మరియు మహిళలకు సంబంధించిన చట్టాలు ఉమెన్ రిలేటెడ్ యాక్ట్స్ మరియు హెల్ప్ లైన్ నెంబర్స్ 181, 112,1098, సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించబడుతున్న వివిధ సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని శ్రీమతి బి. హేనసుజనా సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ ఎస్.కె. షహనాజ్ కేస్ వర్కర్స్ పి. శారద పాల్గొన్నారు. ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడిపిఓ సునీలత మరియు చేజర్ల సెక్టార్ సూపర్వైజర్ ఎం. పద్మ పాల్గొన్నారు. ఎస్సీ కాలనీ మహిళలు మరియు డ్వాక్రా మహిళలకు 50 మంది పాల్గొనడం జరిగినది. మహిళా సాధికారత మహిళల హక్కులు మరియు సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలపై ఎస్ సి కాలని నందు బేటి బచావో –బేటి పడావో" వార్షిక క్యాలండర్ అనుసరించి హబ్ –మహిళా సాధికారిత– మహిళలు వంటి చట్టాలపై అవగాహన కల్పించారు.

## పిల్లల్లో ఎదుగుదల నవచేతన కార్యక్రమం పై అవగాహన

**అంగన్వాడి కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ప్రాజెక్టు డైరెక్టర్ బి. హేనాసుజన్**




**చేజర్ల జూన్ 05 (వార్తాప్రభ)** మండల కేంద్రములోని చేజర్ల జడ్పీ హైస్కూల్ నందు చిన్నారుల సమగ్ర అభివృద్ధి ఆరోగ్య పరిస్థితులను సమర్థవంతంగా అంచనా వేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత ఈసిడి స్క్రీనింగ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు ప్రాజెక్టు డైరెక్టర్ బి. హేనాసుజన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ నవచేతన కార్యక్రమం మీద 0 నుండి 6 సంవత్సరాల పిల్లల్లో ఎదుగుదల పోషకాహార లోపాలు మానసిక రుగ్మతలు ఇతర ఆరోగ్య సమస్యలు ప్రారంభ దశలోనే గుర్తించి వారికి స్క్రీనింగ్ ద్వారా సేవలందించి ప్రారంభ దశలోనే వైకల్యాన్ని గుర్తించి పిల్లల యొక్క భవిష్యత్తుకు మంచి పునాది వేసే విధంగా అంగన్వాడీ కార్యకర్తలందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరు మెడికల్ ఆఫీసర్ నవీన్ పిల్లలు పుట్టినప్పటి నుండి ప్రారంభ దశలోనే వచ్చేటువంటి వైకల్యాల గురించి అంగన్వాడీ కార్యకర్తలు ఏవిధంగా స్క్రీనింగ్ చేయాలి స్క్రీనింగ్ చేసిన తర్వాత గుర్తించిన వైకల్యాన్ని డాక్టర్ రెఫర్ చేస్తూ అవసరమైతే డైస్ పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. 1000 రోజుల సంరక్షణ గురించి సిడిపిఓ పి సునీత తెలియజేశారు. పిల్లలలో అభివృద్ధి చెందవలసిన ఐదు రకాల అభివృద్ధిలు గురించి స్థూల చలనం సూక్ష్మ చలనం భాష మేధా మరియు సామాజిక భావ ఉద్వేగ అభివృద్ధిల గురించి సూపర్వైజర్ ఎం. పద్మ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అన్ని సెంటర్ల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో నెట్ జీరో హెల్తీ క్యాంపస్.

**కార్యక్రమాన్ని ప్రారంభించిన సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీమతి లావణ్య వేణి.**



**మచిలీపట్నం జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని గొల్లనపల్లి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీమతి లావణ్య వేణి, నేడు "నెట్ జీరో హెల్తీ క్యాంపస్" కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె వసతి గృహ ప్రాంగణంలో చేపడుతున్న పనులను పరిశీలించి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) సిబ్బంది, హార్ట్‌ఫుల్‌నెస్ బృంద సభ్యులతో కార్యక్రమ అమలుపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఇతర విద్యాసంస్థలను పర్యావరణహిత ప్రాంగణాలుగా తీర్చిదిద్దేందుకు "నెట్ జీరో హెల్తీ క్యాంపస్" కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,047 విద్యాసంస్థలను ఈ కార్యక్రమం కింద గుర్తించగా, కృష్ణా జిల్లాలో 19 విద్యాసంస్థలు ఎంపికైనట్లు పేర్కొన్నారు. గొల్లనపల్లి వసతి గృహాన్ని ఆదర్శ నమూనాగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొంటూ, "అనంత ఆరణ్య" (అల్ట్రా హైడెన్సిటీ ప్లాంటేషన్) విధానంలో సుమారు 0.25 ఎకరాల విస్తీర్ణంలో 1,650కు పైగా మొక్కలను నాటుతున్నట్లు తెలిపారు. మొక్కల పెంపకం, సంరక్షణ మరియు పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి మొక్కల మనుగడను నిర్ధారించాలని ఆదేశించారు. నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు, కంపోస్టింగ్ యూనిట్ల స్థాపన, వర్షపు నీటి సంరక్షణ గుంతల నిర్మాణం, అనంత అరణ్య నమూనాలో అధిక సాంద్రతతో మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ చర్యల ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు పచ్చదనం పెంపొందించడం, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్ డి జి ఎస్) సాధనకు దోహదపడుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, పచ్చని మరియు పర్యావరణహిత విద్యా వాతావరణాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని లావణ్య వేణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ షేక్ షాహిద్ బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ కె. జగదీశ్వరరావు, ఏఎస్‌డబ్ల్యూఓ, హెచ్‌డబ్ల్యూఓ, ఇతర సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మరియు హార్ట్‌ఫుల్‌నెస్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే



జగ్గయ్యపేట జూన్ 5 (వార్తప్రభ) ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో గురువారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ఇంధన వినియోగాన్ని తగ్గించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ జగ్గయ్యపేట పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బలుసుపాడు రోడ్డులో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వయంగా సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొని యువతకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువజన ప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గురుకుల పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఒక్కరోజు మొక్క నాటడం కాకుండా, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించడం కూడా మన కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం, వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మానవాళికి సవాలుగా మారాయని అన్నారు. భూమిని, ప్రకృతి సంపదను, భావితరాల భవిష్యత్తును కాపాడుకోవాలంటే ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాల్సిన అవసరం ఉందన్నారు. పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాల వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించి, రోజువారీ ప్రయాణాలకు సైకిళ్లు, ఈ-సైకిళ్లు వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. ఇంధన రహిత ప్రయాణం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా వ్యక్తిగత ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని చెప్పారు. నిత్యం సైకిల్ తొక్కడం ద్వారా శారీరక దృఢత్వం పెరగడంతో పాటు గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం వంటి అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చన్నారు. ప్రకృతిని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడినట్లేనని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెట్లను పెంపొందించడం, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి చర్యల ద్వారా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, పచ్చదనంతో నిండిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నూకల కుమార్ రాజా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్స్ సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, నకిరకంటి వెంకట్, కర్ల జోజి, దువ్వల రామకృష్ణ, కాటగాని నరసింహారావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, మాజీ కౌన్సిలర్లు మారేపల్లి శౌరి, కటికల అనిల్, షేక్ ఇజాజ్, కోటగిరి సుధాకర్, రాయపూడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రమాణం చేసిన విద్యార్థులు**

**పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ గృహంపై ఘనంగా వేడుకలు**

**ప్లాస్టిక్ బహిష్కరణ, ప్రకృతి సంచుల వాడకంపై చిన్నారుల పట్టుదల**



**సూరారం, జూన్ 5, (వార్తాప్రభ)** : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సూరారం కాలనీలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ప్రముఖ సామాజికవేత్త, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ నివాస భవనంపై ఈ కార్యక్రమాన్ని వైవిధ్యంగా నిర్వహించారు. ఆయన మనుమరాళ్లు జైని, ఈశాన్వని ఆద్వర్యంలో పలువురు పాఠశాల విద్యార్థులు, చిన్నారులతో కలిసి ఈ వేడుకలను చేపట్టారు.

**మిద్దె తోటపై పూల మొక్కలు నాటడం** పర్యావరణ దినోత్సవ స్ఫూర్తిని చాటుతూ చిన్నారులు, విద్యార్థులు అందరూ కలిసి కోల రవీందర్ ముదిరాజ్ ఇంటి పైభాగంలో (మిద్దెపై) వివిధ రకాల పూల మొక్కలను నాటారు. మొక్కలకు నీళ్లు పోసి, వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. మొక్కలు నాటిన అనంతరం విద్యార్థులందరూ పర్యావరణాన్ని కాపాడతామంటూ ఏకకంఠంతో చేసిన ప్రమాణ స్వీకారం అందరినీ ఆలోచింపజేసింది. విద్యార్థులు చేసిన ప్రమాణం పర్యావరణానికి పెను ముప్పుగా మారిన ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ ఇస్తరాకులను జీవితంలో ఎప్పుడూ వాడబోమని భీష్మించారు. శుభకార్యాలలో గాని, నిత్య జీవితంలో గాని ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా కేవలం మోదుగ ఆకులు, అరటి ఆకులు, స్టీల్ ప్లేట్లు (పాత్రలు) మరియు గుడ్డతో చేసిన చేతి సంచులను మాత్రమే ఉపయోగిస్తామని ప్రమాణం చేశారు. జీవకోటికి ఆధారమైన నీటిని వృథా చేయకుండా ఎంతో పొదుపుగా వాడుతామని స్పష్టం చేశారు. ఈ పర్యావరణ పరిరక్షణ నియమాలను కేవలం తామే పాటించడమే కాకుండా, తమ ఇళ్లలోని పెద్దలకు, తల్లిదండ్రులకు సైతం దీనిపై



పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తామని చిన్నారులు గట్టిగా నినదించారు. ఈ సందర్భంగా కోల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కేవలం ప్రభుత్వాలదే కాదని, ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. మన ఇంటి నుంచే మార్పు ప్రారంభం కావాలని, చిన్నారుల్లో చిన్నతనం నుంచే పర్యావరణంపై మక్కువ పెంచితేనే దేశానికి భవిష్యత్తు ఉంటుందని ఆకాంక్షించారు. ఈ పర్యావరణ అవగాహన మరియు సేవా కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులతో పాటు స్థానికులు వేణు, భప్పు, బాలు, డ్రైవర్ శివ, గోపాల్, రాజు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# చిన్నారుల కిలకిలలు..!!

- సర్కారు బడుల కళకళలు
- ప్రభుత్వ స్కూళ్ళలో 'ప్రీ-ప్రైమరీ' వరం
- ఊరూరా బడిబాట.. పల్లె పల్లెకూ చైతన్యం
- పెద్దాపూర్ బడిబాటలో సరికొత్త విప్లవం
- ఇక ప్రభుత్వ పాఠశాలల్లోనే ఎల్‌కేజీ, యూకేజీ




**పెద్దపల్లి/జూలపల్లి: జూన్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)** ఒకప్పుడు కార్పొరేట్ స్కూళ్ల ఫీజులు కట్టలేక, పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేస్తూ అల్లాడిపోయిన కన్నప్రేమల కథలన్నీ ఇక గతం. అమ్మ ఒడి లాంటి ప్రభుత్వ బడి.. ఇప్పుడు సరికొత్త హంగులతో, ఆధునిక ముస్తాబుతో చిన్నారులను రమ్మని పిలుస్తోంది. "అక్షరం" పురిటిగడ్డపై సర్కారు వేసిన సరికొత్త అడుగు.. మధ్యతరగతి, పేద కుటుంబాల పాలిట అక్షరాలా ఒక వరం.

**ర్యాలీగా కదిలిన పెద్దాపూర్.. పల్లె పల్లెకూ బడిబాట** జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామం నేడు సరికొత్త ఉత్సాహంతో ఉరకలెత్తింది. "బడిబాట" కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఏకమై ఊరేగింపుగా కదిలారు. ప్రతీ ఇంటి తలుపూ తట్టి, ప్రతి తల్లిదండ్రుల కళ్లల్లో ఆశల దీపాలు వెలిగించారు. లక్షల ఫీజుల ప్రైవేట్ మాయలో పడకండి..మన పెద్దాపూర్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో నాణ్యమైన చదువును ఉచితంగా అందుకోండి అంటూ ఉపాధ్యాయులు ఊరంతటా చైతన్యాన్ని నింపారు.

**ప్రభుత్వ బడిలోనే ప్రీ-ప్రైమరీ** ఈ ఏడాది బడిబాట కేవలం ప్రచారానికే పరిమితం కాలేదు, ఒక సరికొత్త చరిత్రకు నాంది పలికింది. ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్‌కేజీ, యూకేజీ (ప్రీ-ప్రైమరీ) తరగతులు ప్రారంభమవుతున్నాయి అనే వార్త తల్లిదండ్రుల్లో అమితానందాన్ని నింపింది. ఇకపై చిన్నారుల ముద్దులొలికే కేకలు, అమాయకపు నవ్వులు మన సర్కారు బడిలోనే వినపడనున్నాయి. ప్రైవేట్ స్కూళ్లకు ఏమాత్రం తీసిపోని విధంగా, ఆటపాటలతో కూడిన మోడరన్ ఎడ్యుకేషన్‌ను ఉచితంగా అందించేందుకు బడి సిద్ధమైంది.

**కదంతొక్కిన ఊరు.. ఒక్కటైన జనం** ఈ అద్భుతమైన మహోత్సవంలో పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, వార్డు మెంబర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాగమయి, ఉపాధ్యాయులు ఆకుల రాజన్న, ఇతర ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సెంటిమెంట్‌ను, మోడరన్ విజన్‌ను జోడించి ఉపాధ్యాయులు చేసిన మోటివేషన్ చూసి.. ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్న తమ పిల్లలను ఈసారి ప్రభుత్వ బడికే పంపుతామని పలువురు తల్లిదండ్రులు సంతోషంగా ముందడుగు వేశారు.

**కన్నవారికి ఒకే ఒక్క మాట..!** అమ్మలు, నాన్నలు.. ఆలోచించండి! మీ బిడ్డల భవిష్యత్తుకు భరోసా, వారి మేధస్సుకు సరైన దిశ చూపేది మన ప్రభుత్వ బడే. రూపాయి ఖర్చు లేకుండా, కార్పొరేట్ స్థాయి విద్యను మీ ఊరిలోనే మీ పిల్లల కళ్లముందు అందించే ఈ అద్భుతమైన అవకాశాన్ని అస్సలు వదులుకోవద్దు. ఇప్పుడే నిర్ణయం తీసుకోండి.. మీ చిన్నారులను సర్కారు బడికి పంపండి.

# విద్యార్థుల భవితకు పునాది అభ్యసనం.!

**ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఆరు రోజుల శిక్షణా తరగతులు.**



**మచిలీపట్నం జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రాథమిక స్థాయిలో ఒకటి రెండు తరగతుల బోధించే ఉపాధ్యాయులకు 6 రోజుల శిక్షణా తరగతులు స్థానిక నగరపాలక సంస్థ బాలికోన్నత పాఠశాల పార్క్ స్కూల్ నందు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో, జిల్లా విద్యాశాఖ వారు నిర్వహిస్తున్నారు. బందరు నియోజకవర్గంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఈ శిక్షణా తరగతులు నాలుగు రూముల్లో నిర్వహించడం జరుగుతోంది. ఈ విద్యా సంవత్సరం నుండి ఒకటి నుండి ఐదు తరగతులు పాఠ్యపుస్తకాలు నూతనంగా రూపొందించడం వల్ల దానికి తగ్గ విధంగా పునాది అభ్యసనం (ఎఫ్ ఎల్ ఎన్) మీద శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. 211మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కట్టేయాలి శిక్షణ పొందుతున్నారు. ఒకటి, రెండు తరగతులు బోధించే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. పిల్లలను పాఠ్యాంశాల అభ్యసనానికి మానసికంగా శారీరకంగా భాషాపరంగా సిద్ధం చేసే ప్రారంభ కార్యక్రమాలను పాఠశాలలు తెరిచిన అనంతరం 36 రోజులు నిర్వహిస్తారు. ఇలా సంసిద్ధత కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పిల్లల్లో ఉన్న బెరుకు, బిడియం, తొలగి వారు పాఠశాలలో విద్యా సంసిద్ధతకు సిద్ధంగా ఉండటానికి ఈ శిక్షణలు ఉపయోగపడతాయి. శిక్షణా కార్యక్రమంలో ఈ సంవత్సరం నూతనంగా ప్రవేశపెట్టబడిన సంసిద్ధత పుస్తకాల గూర్చి అధ్యయనం చేయించడం, మారిన మూల్యాంకన పద్ధతుల గురించి వివరించడం, నూతన విద్యా విధానం (ఎన్పీఈ 2020) నందలి అంశాలకు అనుగుణంగా ఒకటి నుండి ఐదు తరగతుల వరకు మారిన పాఠ్యపుస్తకాల గురించి ఈ శిక్షణలో ఉపాధ్యాయులకు అవగాహన కలిగించడం జరుగుతోంది. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు శిక్షణ ను నిర్వహిస్తున్నారు. శిక్షణా తరగతులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్విరామంగా జరుగుతున్నాయి. శిక్షణకు హాజరైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉదయం చక్కని బ్రేక్ ఫాస్ట్, 11 గంటలకు స్నాక్స్, టీ , మజ్జిగ మధ్యాహ్నం లంచ్, సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి స్నాక్స్ టీ, అందిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలకు కోర్సు డైరెక్టర్ గా గురు ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. శిక్షణ కార్యక్రమాలకు కోఆర్డినేటర్ గా కే శ్రీనివాసరావు (బందరు మండల సౌత్ ఎంఈఓ) వ్యవహరిస్తున్నారు. నాదెళ్ల మురళీకృష్ణ కోర్స్ అబ్జర్వర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో రిసోర్స్ పర్సన్స్ గా జె .ఝాన్సీ, సిహెచ్ విజయ్ కుమారి, బి వెంకటేశ్వరరావు, వి నాగ శ్రీనివాస్, సిహెచ్ సత్య శ్రీనివాస ప్రసాద్, ఎన్ వెంకట శివ నాగరాజు, ఎల్ రవి కుమార్, సిహెచ్ శివరామకృష్ణ, కే మనోజ్ కుమార్ లు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు శిక్షణను ఇస్తున్నారు. వీరు జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్సన్స్ గా శిక్షణ పొందారు.

# 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ ప్రక్రియకు శ్రీకారం

- మహిళలు, చిన్నారులతో కలసి స్వయంగా విత్తన బంతులు తయారు చేసిన పవన్ కళ్యాణ్
- డ్రోన్ల ద్వారా సీడ్ బాల్స్ వెదజల్లే ప్రక్రియను వీక్షించిన ఉప ముఖ్యమంత్రి
- మూలపాడు బటర్ ఫ్లై పార్కులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్








**ఇబ్రహీంపట్నం, జూన్ 05(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మూలపాడులో శుక్రవారం ఉదయం బటర్ ఫ్లై పార్క్ లో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలసి స్వయంగా సీడ్ బాల్స్ తయారు చేశారు. అంకుడు, తెల్లపొణికి, వేప, కుంకుడు, రావి, మర్రి, వెదురు, ఉసిరి, చింత, మోదుగ తదితర స్వదేశీ జాతి విత్తనాలతో ఈ సీడ్ బాల్స్ తయారు చేశారు.

**రాష్ట్రవ్యాప్తంగా 300 ప్రాంతాల్లో సీడ్ బాల్స్ తయారీ** రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 ప్రాంతాల్లో విస్తృతంగా సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూలపాడు బటర్ ఫ్లై పార్క్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ వీక్షించారు. సీడ్ బాల్స్ తయారీ ప్రక్రియలో పాల్గొన్న ప్రజలతో ముచ్చటించారు. సీడ్ బాల్స్ ఆవశ్యకతను వివరించిన చిన్నారులను అభినందించారు. జూన్ 15వ తేదీ నాటికి 2.5 కోట్ల సీడ్ బాల్స్ రూపొందించాలని అధికారులకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు దిశానిర్దేశం చేశారు. అనంతరం డ్రోన్ల సహాయంతో కొండ శిఖరాలపై విత్తన బంతులు జారవిడిచే ప్రక్రియను పరిశీలించారు.

**ప్రతి ఎకో పార్కులో ఒక యోగా హాల్** అంతకు ముందు మూలపాడు బటర్ ఫ్లై పార్కులో అటవీ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పవన్ కళ్యాణ్ సందర్శించారు. బటర్ ఫ్లై పార్కు నమూనా పరిశీలనలో అక్కడ యోగా హాల్ నిర్మాణం ఆయనను ఆకట్టుకుంది. ప్రతి ఎకో టూరిజం పార్కులో ఒక యోగా హాల్ నిర్మించే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**కొయ్య బొమ్మలు, కళాకృతుల ప్రచారానికి హామీ** అనంతరం కొండపల్లి కొయ్య బొమ్మలు తయారీకి వినియోగించే తెల్ల పొణికి దుంగలను పరిశీలించారు. పక్కనే ఏర్పాటు చేసిన కొండపల్లి కొయ్య బొమ్మలు, ఉదయగిరి కళాకారులు నిర్ద, బిల్ల నిర్ద, వేప కర్రతో తయారు చేసిన గ్లాసులు, గరిటలు వంటి వంట ఇంటి సామాగ్రిని ఆసక్తిగా తిలకించారు. చిత్తూరు నుంచి వచ్చిన కళాకారులు బొమ్మల తయారీకి అవసరం అయిన చెక్క లభించడం లేదని తెలుపగా, వుడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొయ్య బొమ్మల కళాకారుల చేత ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రతిమను తయారు చేయించాలని కోరారు. అద్భుతమైన కళారూపాలకు మార్కెటింగ్ కల్పించేందుకు, ప్రచారం ద్వారా ప్రాచుర్యం కల్పించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి రెండు నెలలకి ఓ ప్రాంతంలో చేతి వృత్తుల కళాకారులను కలిసే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణప్రసాద్,అటవీ, పర్యావరణ శాఖల ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పీవీ చలపతిరావు గారు, అటవీశాఖ సలహాదారుడు శ్రీ మల్లికార్జునరావు, కలెక్టర్ లక్ష్మీశ , జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, మైలవరం ఇంఛార్జ్ అక్కల రామ్మోహన రావు, తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకం నిర్వాహకులకు శిక్షణ





**అనుమసముద్రంపేట జూన్ 05 (వార్తాప్రభ ప్రతినిధి)** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకం నిర్వాహకులకు శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ క్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖధికారులు యం.జ్యోతి డి.సాయి ప్రసాద్ ల ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాలలలో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న కుక్ కం హెల్పర్స్ కు వంట విధానాలు మరియు పోషక విలువలు ఫుడ్ ప్రాసెసింగ్ ఆరోగ్యం పరిశుభ్రత ఆరోగ్యాకరమైన వంట పద్ధతులు వివరించారు అలాగే అగ్ని ప్రమాద నివారణ చర్యలు విపత్తు నిర్వహణ తదితర అంశాల మీద అవగాహన సవివరంగా బయాలజీకల్ సైన్స్ ఉపాధ్యాయులు జి.శ్రీహరి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటిలు కుక్ కం హెల్పర్స్ పాల్గొన్నారు

## వర్క్‌లోడ్ వద్దు.. పీస్ ఆఫ్ మైండ్ ముద్దు!!

- ఒత్తిడిని 'డిలీట్' చేసి.. విజయాన్ని 'డౌన్‌లోడ్' చేసుకుందాం
- భారం దించుదాం.. స్మార్ట్‌గా గెలుద్దాం
- గుండె ధైర్యమే.. అసలైన పవర్ బ్యాంక్
- నవ్వుతూ సాగుదాం.. సక్సెస్ కొడదాం
- థింక్ అండ్ ఫాలో "విజన్ ఆంధ్ర" మంత్రం




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాత్రి 11 గంటలు. లాప్‌టాప్ స్క్రీన్ వెలుతురు ముఖంపై పడుతుంటే, చేతిలో చల్లారిపోయిన కాఫీ కప్పుతో, కళ్ల కింద నల్లటి వలయాలతో అద్దంలో మిమ్మల్ని మీరు ఎప్పుడైనా చూసుకున్నారా? ఆ క్షణంలో... 'సక్సెస్ అంటే ఇదేనా? ఈ పరుగు పందెం ఎక్కడికి తీసుకెళ్తోంది?' అనే ప్రశ్న గుండెల్లో మెదిలిందా? ఈ రోజుల్లో కెరీర్, టార్గెట్లు, డెడ్‌లైన్లు... ఇవన్నీ మనల్ని ఒక యంత్రంలా మార్చేస్తున్నాయి. గెలుపు గుర్రం ఎక్కాలనే ఆరాటంలో, ప్రాణం లాంటి ప్రశాంతతను పణంగా పెట్టేస్తున్నాం. కానీ ఒక్కటి గుర్తుంచుకోండి...

**విజయం అనేది జీవితంలో ఒక భాగం మాత్రమే, జీవితమే విజయం కాదు.** ఆ బరువును కాస్త దించేయండి. మనం రోజూ మోస్తున్న పని భారం మన మెదడుకే కాదు, మన మనసుకూ గాయాలు చేస్తోంది. ఆఫీస్ ఫైళ్లను సర్దినట్టు, మన ఆలోచనలను కూడా కాస్త రీ-అరేంజ్ చేసుకోవాల్సిన టైమ్ వచ్చేసింది.

**నో చెప్పడం నేర్చుకుందాం** అన్ని పనులూ మనమే చేసేయాలి, అందరినీ మనమే ఇంప్రెస్ చేయాలనే భారాన్ని కాస్త తగ్గించుకుందాం.

**స్మార్ట్ వర్క్.. నాట్ హార్ట్ బ్రేకింగ్ వర్క్** గంటల తరబడి డెస్క్‌కు అతుక్కుపోవడం కాదు, ప్లానింగ్‌తో పనిని ముగించి మనకంటూ కాస్త 'మీ టైమ్' కేటాయించుకుందాం.

**మానసిక స్థైర్యం మన లోపలి అసలైన 'పవర్ బ్యాంక్'** ఒత్తిడి అనేది బ్యాటరీని డ్రైన్ చేసే యాప్ లాంటిది. దాన్ని అన్‌ఇన్‌స్టాల్ చేయాలంటే మనకు కావాల్సింది మానసిక స్థైర్యం. కంటి నిండా నిద్ర, గుండె నిండా ధైర్యం, ముఖంపై చిన్న నవ్వు... ఇవే మనం ఒత్తిడికి ఇచ్చే పర్ఫెక్ట్ రిటర్న్ గిఫ్ట్. మనం మానసికంగా బలంగా ఉన్నప్పుడు, ఎలాంటి కష్టమైనా 'జస్ట్ ఏ ఫేజ్' (ఇదో చిన్న దశ మాత్రమే) అనిపిస్తుంది. అమ్మ చేతి ముద్దలో ఉండే హాయిని, స్నేహితులతో గడిపే పది నిమిషాల నవ్వులని, కిటికీ గుండా వచ్చే చల్లటి గాలిని ఆస్వాదించడం మొదలుపెడితే... ఒత్తిడి తనంతట తానే పక్కకు తప్పుకుంటుంది.

**కొత్త మంత్రం జపిద్దామా!**

**ఒత్తిడిని పక్కన పెడదాం.. విజయాన్ని అందుకుందాం.** ఈ మోడర్న్ లైఫ్‌లో మనకు కావాల్సింది బర్న్-అవుట్ (అలిసిపోవడం) అవ్వడం కాదు, బ్రైట్‌గా వెలగడం. పని భారాన్ని పక్కన పెట్టి, మనసును తేలిక చేసుకున్నప్పుడే అసలైన ఐడియాలు పుడతాయి. ఆ ఐడియాలే మనల్ని సక్సెస్ వైపు నడిపిస్తాయి.

కాబట్టి, ఈ రోజు నుంచే...మొబైల్స్, లాప్‌టాప్‌తో పాటు ఒత్తిడిని కూడా కాసేపు 'షట్‌డౌన్' చేద్దాం. గుండె నిండా ధైర్యాన్ని నింపుకుందాం. ఆనందంగా, ఆరోగ్యంగా ఉంటూనే విజయాన్ని ముద్దాడదాం. ఎందుకంటే... మీరు గెలిచినప్పుడు చప్పట్లు కొట్టే ప్రపంచానికి, ఆ గెలుపు వెనుక మీ నవ్వు కూడా అంతే ముఖ్యం.

గడ్డం రాజు
వార్తాప్రభ ప్రతినిధి

## యువత సుస్థిర జీవనశైలిని అలవర్చుకోవాలి

**సామాజిక కార్యకర్త - కర్లపాటి**



**జగ్గయ్యపేట జూన్ 5 (వార్తప్రభ )** భవిష్యత్ తరాలకు సురక్షితమైన సమగ్రమైన వనరులను అందించవ లసిన బాధ్యత ఈ తరం పై ఉందని సామాజిక కార్యకర్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు .ప్రపంచవ్యాప్తంగా వస్తున్న వాతావరణ మార్పులు నానాటికి తీవ్ర రూపాన్ని దాలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూతాపం పెరగటం, ధృవ ప్రాంతాలలో మంచు కరిగిపోవడం, సముద్రమట్టం పెరగడం, అడవులు తగలబడి పోవడం, ప్లాస్టిక్ కాలుష్యం సముద్రాలను సైతం విషపూరితం చేయటం మానవాళి మనుగడకే ముప్పుగా మారిందన్నారు. కాలుష్యం, ఎండల తీవ్రత మన దేశంలో, రాష్ట్రంలో పర్యావరణ సమతుల్యతను దారుణంగా దెబ్బతీస్తున్నాయన్నారు. వేసవికాలంలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు, తీవ్రమైన నీటి ఎద్దడి, పట్టణీకరణ పేరుతో చెట్లను విచ్చలవిడిగా నరికి వేయటం, మన కళ్ళ ముందే జరుగుతున్నాయన్నారు. ప్లాస్టిక్ వాడకం నానాటికి భూసారాన్ని నాశనం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనే ప్రస్తుత తరం బాధ్యతని పేర్కొన్నారు. వాతావరణ చర్యలు, జలచరాల సంరక్షణ, భూమి పై జీవనం వంటి అంశాలు కేవలం కాగితాలకే పరిమితం కాకూడదన్నారు. మన పూర్వీకులు అందించిన పచ్చని ప్రకృతిని రాబోయే తరాలకు అందించవలసిన బాధ్యత ఈ తరం పై ఉందన్నారు. ఇది రాబోయే తరాల పట్ల మనకున్న నైతిక ధర్మమని పేర్కొన్నారు. దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద కార్యాచరణ శక్తి ఈ తరం యువత అని పేర్కొన్నారు. ఈ పర్యావరణ దినోత్సవ సాక్షిగా యువతకు పిలుపునిచ్చారు. ఫోటోల కోసమే కాకుండా మొక్కలు నాటి వాటిని సంరక్షించటం కీలకమన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలన్నారు. జల సంరక్షణన కార్యక్రమాలను చేపట్టాలన్నారు, నీటిని వృథా చేయకుండా వర్షపు నీటిని నిలువ చేసుకునే పద్ధతుల్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రకృతి వనరులు దుర్వినియోగం చేయకుండా సుస్థిరాభివృద్ధికి తోడ్పడేలా రోజువారి అలవాట్లను మార్చుకుంటూ సుస్థిర జీవనశైలి కలిగి ఉండాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు పచ్చని ప్రగతిని నిర్మించడంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం



**జగ్గయ్యపేట జూన్ 5 (వార్తప్రభ)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ పిలుపుమేరకు నిర్వహిస్తున్న అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని బాడ్మింటన్ స్టేడియం ముందు వేప మొక్కను నాటడం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు యాపంగు రాజా, పట్టణ ప్రధాన కార్యదర్శులు వల్లపునేని గోవిందరావు, కంబాల గోపి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అన్నవరపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కైకాల కళామందిరంను ప్రదర్శనలకు అనువుగా తీర్చిదిద్దండి..



**గుడివాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** శుక్రవారం గుడివాడ పట్టణ కళా సంఘాల ఆధ్వర్యంలో గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాముని కలిసి కైకాల కళామందిరమును ప్రదర్శనలకు అనువుగా తీర్చిదిద్దవలసిందిగా అభ్యర్థించడం జరిగింది మేము ఇచ్చిన వినతి పత్రాన్ని శాసనసభ్యులు వెంటనే సంతకం చేసి మున్సిపల్ కమిషనర్‌కి అందించ వలసిందిగా వ్యక్తిగత కార్యదర్శికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం అధ్యక్షులు కొడాలి రాజా, కృష్ణ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి. సత్యనారాయణ, మట్ట రాజా, ఆర్‌విఎల్ నరసింహారావు, కోటేశ్వరి, సుఖమంచి మల్లిక్, లోయ రాధాకృష్ణ, పెద్దిబోయిన కృష్ణ హితేష్, పి.వి.ఎన్.డి. ప్రసాద్, జన్ను బాబురావు, గొరిపర్తి మురళి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మై భారత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం




**గుడివాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** గన్నవరం మున్సిపల్ మైదానం లో మై భారత్ సహకారం తో మరియు ఇగ్నిటెడ్ మైండ్స్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సంస్థ ప్రతినిధులు పి.చరణ్ మరియు వాలంటీర్లు చిన్నారులతో మరియు పెద్దవారితో మొక్కలు నాటించారు. మైదానం లోని యువతీ యువకులకు, పిల్లలకు పర్యావరణ పరిరక్షణ అవసరం గురించి పిలుపునిచ్చారు. మై భారత్ తరపున యువత సమాజ సేవ కార్యక్రమాలు చేపట్టవచ్చునని జిల్లా యువజన అధికారి బి ప్రదీప్ కుమార్ పిలుపునిచ్చారు. తమ గ్రామంలో కార్యక్రమం చెయ్యాలనుకునే యువత కోసం ప్రభుత్వం మై భారత్ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పారిశ్రామికవేత్త బి. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



**గుడివాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** శుక్రవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి ఆధ్వర్యంలో గుడివాడలో మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు మొక్కలు నాటే కార్యక్రమం కూరగాయల విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు దండమూడి జయలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణం గురించి.. వృక్షో రక్షిత రక్షిత : అని చెప్పి పరిరక్షణ అవగాహన కల్పించారు. అధ్యక్షుడు దండమూడి సీతారామ స్వామి మాట్లాడుతూ పర్యావరణ విలువ తెలియజేశారు. కృష్ణా జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరు వీర శేషగిరి రావు పర్యావరణ ప్రాముఖ్యత వివరించారు. సంస్థ చైర్మన్ వేణుగోపాలరావు మొక్కల గురించి వివరించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా కోశాధికారి గోపిరెడ్డి, సెక్రటరీ నందమూరి పద్మజ, వైస్ ప్రెసిడెంట్ ఘంటసాల రామకృష్ణ కోశాధికారి రాధాకృష్ణ జాయింట్ సెక్రెటరీ మోహన్ రావు, చింతలూరి సత్యనారాయణ, టీచర్ రామారావు, కొమ్ము వెంకటేశ్వరరావు, దుడ్డు వెంకటేశ్వరరావు, మెరుగు మాల బ్రహ్మయ్య, వీరమాచినేని శైలజ తదితరులు పాల్గొన్నారు.

## భూమి ఆరోగ్య పరిరక్షణకు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించండి -ఎంఏవో కె.సిహెచ్. సూరిబాబు






**జి.కొండూరు,జూన్ 5 (వార్తాప్రభ) :** భూమి ఆరోగ్యన్ని పరిరక్షించాలంటే రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్. సూరిబాబు పేర్కొన్నారు.జి కొండూరు మండల పరిధిలోని కోడూరు గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో ఎంఏవో సూరిబాబు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.భూసార పరీక్షా ఫలితాల ఆధారిత ఎరువులు వాడకం,ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించుట,సేంద్రియ, పచ్చిరొట్ట మరియు జీవన ఎరువుల వాడకాన్ని పెంపొందించుటం, నానో యూరియా మరియు నానో డి.ఎ.పి వంటి ఆధునిక ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించుట తదితర అంశాలపై రైతులకి అవగాహన కల్పించారు.

# పెడనలో ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమం

● పాల్గొన్న జిల్లా కలెక్టర్ శాసనసభ్యులు కాగిత ● 53 అర్జీలు స్వీకరణ





**పెడన,జూన్ 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పాలనను చేరువ చేయాలనే ఉద్దేశంతో నియోజకవర్గాలలో ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో కలసి నియోజకవర్గ కేంద్రమైన పెడనలోనీ మునిసిపల్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక.... మీకోసం కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. పెడనలో మొత్తం 53 అర్జీలు స్వీకరించడం జరిగింది.

**అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి:** కృత్తివెన్ను మండలం ఇంతేరు గ్రామస్తులు టి ఆంజనేయులు బి సాయికుమార్ధి రాము మాట్లాడుతూ గ్రామంలో అధికంగా అగ్నికుల క్షత్రియులు వేట వృత్తి ఆధారంగా జీవనం సాగిస్తున్నామన్నారు. వేట ద్వారా వచ్చే మత్స్యసంపదను ఇతర ప్రాంతాలకు తీసుకుని వెళ్లి అమ్ముకొని ఇంటికి చేరడానికి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో తమ గ్రామంలో మచిలీపట్నం డిపో నుండి తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు వస్తూ ఉండేదని తర్వాత బస్సు నిలిపివేయడంతో మత్స్య ఉత్పత్తులను అమ్ముకునే వ్యాపారస్తులు, కళాశాలకు వెళ్లే విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని, తమ గ్రామానికి ఆర్టీసీ బస్సులు తిరిగి నడపాలని కోరుతూ అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి శుక్రవారం ప్రత్యేక పిజిఆర్ఎస్ మీకోసం కార్యక్రమాన్ని నియోజకవర్గాల్లో నిర్వహించమని ఆదేశాలు జారీ చేసిందన్నారు. వరుసగా నాలుగు వారాలు ఒకే నియోజకవర్గం ఎంపిక చేసుకొని అక్కడే ప్రత్యేక పిజిఆర్ఎస్ నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా పెడన నియోజకవర్గంలో మూడవ శుక్రవారం పిజిఆర్ఎస్ నిర్వహించడం జరిగిందన్నారు. చాలా మంది జిల్లా స్థాయికి రాని వారు కూడాను, నియోజక వర్గ స్థాయి లో వచ్చి తమ సమస్యలను పరిష్కారం చేసుకునే దానికి వీలు ఉంటుందన్నారు. వాస్తవంగా వచ్చిన ప్రతి అర్జీని కూడా ఆన్లైన్లో నమోదు చేసి పరిష్కారం చేయదగ్గ సమస్య అయితే మాత్రం సత్వరంగా పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తాము నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రస్తుతం జిల్లా కలెక్టర్ తో సహా అధికార యంత్రాంగమంతా నియోజకవర్గానికి వచ్చి మీకోసం ద్వారా ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఇది ఒక శుభ పరిణామం అన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డిఓ సాంబశివరావు డిఎస్పి శ్రీనివాసరావు జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్ ఆర్టిసి పర్యవేక్షకులు గోపాల్ విద్యుత్ శాఖ ఈఈ గోవిందరావు మున్సిపల్ కమిషనర్ కొండయ్య పెడన తహసీల్దారు వహీదా ఎంపీడీవో అరుణ గూడూరు తహసిల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో శైలజ బంటుమిల్లీ ఎంపీడీవో శివప్రసాద్ దేవాదాయ శాఖ ఈవో అరుణ, తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## యువతలో పర్యావరణ బాధ్యత పెంపొందించిన ANRCET_NSS విభాగం




**గుడివాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గుడివాడలోని అక్కినేని నాగేశ్వరరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మన భూమి –మన బాధ్యత అనే సందేశంతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల అధ్యక్షులు, ప్రిన్సిపాల్, విభాగాధిపతులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతీకాత్మకంగా శ్రీకారం చుట్టారు. అనంతరం విద్యార్థులు మరియు అధ్యాపకులు కలిసి కళాశాల పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి పర్యావరణ సంరక్షణపై తమ బాధ్యతను చాటిచెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆరిగ రామారావు, కళాశాల అధ్యక్షులు ఎల్.ఆర్.కే. ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.ఎన్.ఎ. ప్రసాద్, కో ఆర్డినేటర్ వి. సత్య శైలజ లు ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, నీటిని పొదుపుగా వినియోగించాలని మరియు పరిశుభ్రమైన పరిసరాల కోసం కృషి చేయాలని సంకల్పించారు. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గ సెక్రటరీ కరస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు ఎన్.ఎస్.ఎస్. యూనిట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రతిపక్ష నేత లింగం ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు

**గుడివాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** శుక్రవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్ సహకారంతో తెలుగుదేశం సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నేత స్నేహశీలి లింగం ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటారనీ.. ఆయన నాయకత్వం, అంకితభావం మనందరికీ ఆదర్శప్రాయమన్నారు. భగవంతుడి ఆశీస్సులతో ఆయన నిండు నూరేళ్ల సుభిక్షంగా, ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాననీ పేర్కొన్న పార్టీకి, ప్రజలకు ఆయన సేవలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం మాజీ జాయింట్ సెక్రెటరీ పర్వతనేని ఆనంద్, తెలుగుదేశం నాయకులు జబీన్, దేవాది నాగేశ్వరరావు, పట్టిపు చిన్నా, షేక్ కరీముల్లా, గుడివాడ టైలరింగ్ అధ్యక్షులు లంకపల్లి లాజరు, తెలుగుదేశం నాయకులు కోడూరు ప్రభువు, బొగ్గరపు తిరుపతయ్య, జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.



## అవుటుపల్లి విజయ కుమారి ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా "ప్రతివారం అన్నదాన" కార్యక్రమం





**విజయవాడ, జూన్ 5 (వార్తాప్రభ) :** సెంట్రల్ నియోజకవర్గం 58వ డివిజన్ లో సెంట్రల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు ఆశీస్సులతో డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ అన్నదాన కార్యక్రమం అవుటుపల్లి విజయ కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి సింగ్ నగర్ ఎస్సై బాల కూర్మినాయుడు మరియు సెంట్రల్ తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరయ్యారు. ప్రతిసారి ఎండనక వాననక గ్యాస్ కొరత ఉన్నా సరే దేనికి చేలించకుండా కుండా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరము నెలలో నాలుగు ఐదు సార్లు పెట్టడం జరుగుతుంది. డొక్కా సీతమ్మ గారి భోజనం అనగానే 58వ డివిజన్లోని డైలీ వర్క్ చేసుకునే ఎంతో ఆకలితో వచ్చి భోజనం చేసి వెళుతూ ఉంటారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కొంత మంది దాతలు ముందుకు వచ్చి సహకారం చేస్తూ ఉంటారు. ఈ డొక్కా సీతమ్మ గారి అన్నదాన కార్యక్రమం నెలలో నాలుగు సార్లు కాకుండా ప్రతిరోజు జరగాలని కోరుకుంటూ అన్నదాన కార్యక్రమాలో పాల్గొన్న సంసాని విజయలక్ష్మి, గుబ్బల జ్యోతి, యర్రోజు అభిలాష్, దాసరి ప్రశాంతి, రాచూరి జయరాజ్, గిరిజ, టిడిపి నాయకులు షేక్ గౌస్ బాషా పాల్గొన్న ప్రతి ఒక్కరికి డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు అవుటుపల్లి విజయ కుమారి ధన్యవాదాలు తెలిపారు.

## టెన్త్ లో స్టేట్ సెకండ్ సాధించిన ఆల్విన్ ను రాజధాని లో సన్మానించిన మంత్రి ఫరూక్

**హనుమాన్ జంక్షన్,జూన్ 5 (వార్తాప్రభ) :** 2025–2026 విద్యా సంవత్సరంలో ప్రతిష్టాత్మకమైన 10 వ తరగతి పరీక్షా ఫలితాల్లో హనుమాన్ జంక్షన్ కు చెందిన ఆల్విన్ 598 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సెకండ్ ర్యాంకు సాధించి తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని గుర్తింపును తెచ్చుకుంది.పలువురు ఉన్నతాధికారుల నుంచి,ప్రజా ప్రతినిధుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది. ఈ క్రమంలో గురువారం రాజధాని అమరావతిలో మైనార్టీ శాఖ మంత్రివర్యులు మహమ్మద్ ఫరుక్ పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను రాజధాని సచివాలయంలోని వారి కార్యాలయంలో సన్మానం చేశారు.ఇందులో మన కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ కు చెందిన సాదిక్ భాషా కుమార్తె అల్విన్ 598 మార్కులు సాధించిన సందర్భంగా మంత్రి ఫరుక్ చేతుల మీద సన్మానం చేశారు.ఈ సందర్భంగా అల్విన్ మాట్లాడుతూ ఇంకా బాగా చదువుకుని సైంటిస్ట్ అయి దేశానికి మంచిపేరు తీసుకువస్తానని తన అభిప్రాయాన్ని తెలియజేసింది.



## రక్త దానము మరొకరికి ప్రాణదానము




**గుడివాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** శుక్రవారం బందరు మండలం గొల్లపాలెం నివాసి జుజ్జువరపు కీర్తి వయసు 27 సంవత్సరాలు మొదటి కాన్పు నిమిత్తము గుడివాడ మండలం దొండపాడు పుట్టింటికి వచ్చినది వారు కీర్తిని కాన్పు నిమిత్తం గుడివాడ ఏరియాహాస్పిటల్ లో చేర్పినారు డాక్టర్లు ఆపరేషన్ చేయాలి ఓ పాజిటు రక్తం కావాలని చెప్పినారు నాకు ఫోన్ చేసి చెప్పినారు వెంటనే మా ట్రస్టు సభ్యుడు ఆర్టీసీకాలనీ నివాసి పెయ్యల శివ వెళ్లి రక్త దానము చేసినారు ప్రసవించినది ఆడపిల్లకి జన్మనిచ్చినది తల్లి పిల్ల కులాసాసకాలంలో రక్తదానము చేసిన శివాని కీర్తి కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త దానము చేయండి రక్త దానము మరొకరి ప్రాణదానము అన్నారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



**గుడివాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గుడివాడ మున్సిపల్ శాఖ వారు పలు ప్రాంతాల్లో మొక్కలు నాటడం జరిగింది గుడివాడ 33 వ వార్డు టైలరింగ్ స్టీల్ గుడివాడ కోర్టు ప్రక్క సందు లో గుడివాడ మున్సిపల్ కమిషనర్ మనోహర్ వరసగా పది ముక్కలు నాటి వాటిని పరిరక్షించడానికి ట్రీ గార్డ్స్ అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు కోడూరు ప్రభు, మూడేడ్ల శ్రీధర్, ఎక్కల కిషోర్, సుబ్రహ్మణ్యం, ఎం ఆర్ మోహన్ రావు, నాయుడు, చందు శ్రీనివాసరావు, సుగ్రీవు శ్రీనివాసరావు మరియు మునిసిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

● బల్లిపర్రు గురుకులంలో మొక్కలు నాటిన కలెక్టర్ బాలాజీ



**పెడన,జూన్ 5 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటడం తో పాటు వాటిని పెంచాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ పెడన మండలం బల్లిపర్రులోని పీఎం శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గురుకులం మొత్తం కలియతిరిగి పరిశుభ్రత ఏర్పాట్లు ఎలా ఉన్నాయో గమనించారు. మరుగుదొడ్లను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం పై విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్ పెడన ఎంపీడీవో అరుణ తహసీల్దారు వహీదా గురుకులం ప్రిన్సిపాల్ రూతమ్మ.ఉపాధ్యాయులు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సీనియర్ వాటర్ పోలో జట్టుకు అనిరుధ్ ఎంపిక




**హైదరాబాద్,జూన్ 5 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర వాటర్ పోలో జట్టుకు ఎల్. అనిరుధ్ ఎంపిక య్యారు. అనిరుధ్ ప్రస్తుతం కొల్లూరు లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఇంటర్ చదువుతున్నారు. సీనియర్ నేషనల్స్ వాటర్ పోలో జట్టుకు ఎంపిక ట్రయల్స్ 2026 మే 24న అంబర్ పేట్ లోని జీహెచ్ఎంసీ స్విమ్మింగ్ పూల్‌లో 11వ తెలంగాణ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ నిర్వహించారు. రాష్ట్ర జట్టుకు అనిరుధ్ ఎంపిక కావడాన్ని స్ట్రోక్స్ స్విమ్మింగ్ స్కూల్ యజమాని చెరుకూరి భరత్, వినయ్, ఇన్‌చార్జ్ ప్రసాద్, స్ట్రోక్స్ హెడ్ కోచ్ ఉ మేనేజర్ ముక్తార్ అహ్మద్, గచ్చిబౌలి ఆక్వాటిక్ స్టేడియం స్విమ్మింగ్ కోచ్ పి .తిరుపతి యాదవ్ , ఇంచార్జి ఆయుష్ యాదవ్ అభినందించారు. ఎల్. అనిరుధ్ 2026 జూలై 7 నుంచి జూలై 12 వరకు చెన్నైలోని ఎస్ఆర్ఎం ఐఎస్టి, కట్టాంకులతూర్‌లో ఉన్న డా. టీ.కే. పారివేదర్ ఆక్వాటిక్ కాంప్లెక్స్‌లో నిర్వహించనున్న 79వ సీనియర్ నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్ (వాటర్ పోలో)లో తెలంగాణ రాష్ట్రాన్ని వాటర్ పోలో జట్టు తరుపున ఆడతారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ పరీక్ష నిర్వహించాలి



**విజయవాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** సుప్రీంకోర్టు యొక్క తాజా ఆదేశాలను అను సరించి రాష్ట్రం లో ఉపాధ్యా యులు టెట్ పరీక్ష క్వాలిఫై కావలసిన నేపథ్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన టెట్ పరీక్ష నిర్వహించా లని డెమొక్రటిక్ పి ఆర్.టి. యు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షు లు. డాక్టర్ డి శ్రీను నేడు విద్యాశాఖ రాష్ట్ర కార్యాలయం లో డైరెక్టర్ అడ్మిన్ పి.పార్వతి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ టెట్ పరీక్షలలో సిలబస్ ను పాస్ మార్కులు తగ్గించాలని కూడ తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలుతెలియజేయడమైనది.ఈ కార్యక్రమం లో డెమొక్రటిక్ పిఆర్టి యు పల్నాడు జిల్లా అధ్యక్షులు జువ్వా జ్ఞానేశ్వర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్రా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు




# ఫీజులుం

## 'పది' విద్యార్థుల జేబులకు చిల్లు

● దోచేస్తున్న 'కార్పొరేట్',ప్రైవేట్ యాజమాన్యాలు ● టిసి ఇవ్వాలంటే రూ.1000 నుంచి రూ.1500 ల వరకు వసూలు చేస్తున్న వైనం ● ఆందోళనల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ● పట్టించుకోని విద్యాశాఖ ఉన్నతాధికారులు

కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను దోచేస్తు న్నాయి.ఫైనల్ పరీక్షల ఫీజులను ఇష్టమొచ్చినట్లు వసూళ్లు చేసిన యాజమాన్యాలు ఇప్పుడు టిసి రూపంలో డబ్బులు దండుకోవడానికి వారికి మరొక అవకాశం దొరికింది.పాఠశాల నుంచి టిసి (ట్రాన్సఫర్ సర్టిఫికెట్ ) ఇవ్వాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అదనపు డబ్బులు వసూళ్లు చేస్తున్నారు.పదో తరగతి పరీక్ష ఫీజు కింద ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ.1500ల నుంచి రూ.2 వేల వరకూ వసూలు చేసిన కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇప్పుడు బదిలీ ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు రూ. 1000 నుంచి రూ. 1500 లు వరకు వసూలు చేస్తున్నా రు. ఎన్టీఆర్ జిల్లా మొత్తంగా చూస్తే కోట్ల రూపాయలను అడ్డ గోలుగా వసూలు చేస్తున్నట్లు సమాచారం.



**మైలవరం/జి.కొండూరు,జూన్ 5 (వార్తాప్రభ) :** పాఠశాల యాజమాన్యా లు విద్యార్థుల నుంచి అదనంగా ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ జిల్లాలోని కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మరోసారి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉచితంగా అందజే యాల్సిన టిసి, మార్క్స్ మెమో లను కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అమ్ము కుంటున్నా యి. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుకు పదోతరగతి తొలిమెట్టు అని భావిస్తారు. అయితే ఆ భావననే అవకాశంగా మార్చుకుని కార్పొరేట్, ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్లా పట్టి పీలుస్తున్నాయి. పదో తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థులకు బదిలీ ధృవీకరణ పత్రం(ఠతీఎఅంటవతీ జవతీఱటఱషఙవ – ుజ) ఉచితంగా ఇవ్వాలి. అయితే కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు అదనపు డబ్బులు వసూలు చేయడం లేదా ఫీజుల పేరు తో ఇబ్బంది పెట్టడం చేస్తున్నారు. దీంతో విద్యార్థు ల తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు. అదనపు వసూళ్లపై అడిగేవారే లేరా....? అని తల్లిదండ్రు లు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికారుల దృష్టికి విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకువెళ్లినా ఆయా స్కూళ్లపై చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తోంది. టి సి లకు ఒక్కరూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకపోయినా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు పేరెంట్స్ ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా మైలవరం నియోజకవర్గంలోని మైలవరం, జి.కొండూరు మండలాల పరిధిలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఈ అదనపు వస్తువుల దందా కొనసాగుతోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దాదాపుగా ఇప్పటికే 80 శాతం పైగా వసూళ్లు జరిగినట్లు తెలుస్తోంది. కొంత మంది పేరెంట్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు చూస్తాం... చేస్తామని నిర్లక్ష్యం గా సమాధానాలు ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి టిసి ల పేరుతో అదనంగా వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేషట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.




# పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవలసిన బాధ్యత మనందరిపై ఉంది..

● "ఒక్క మొక్క- వెయ్యి ప్రాణాలకు ఆధారం" అనే సందేశంతో హరితాంధ్ర సాధనకు అందరూ భాగస్వాములు కావాలని మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు...



**నూజివీడు,జూన్ 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు మంత్రి విజయవాడ క్యాంపు కార్యాలయం చుట్టూ ఉన్నఖాళీ స్థలాల్లో శుక్రవారం మంత్రి కొలుసు పార్థసారథి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ"ఒక్క మొక్క– –వెయ్యి ప్రాణాలకు ఆధారం" అనే సందేశంతో హరితాంధ్ర సాధనకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి ఒక్కరూ కనీసం రెండు మొక్కలను నాటి, సంరక్షించి నట్టయితే పర్యావరణ పరిరక్షణకు తమనిబద్ధతను చాటాలని అన్నారు. ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, పచ్చదనమే భావితరాలకు అమూల్యమైన సంపద అన్నారు. పర్యావరణ సమతుల్యత కోసం సమిష్టిగా కృషిచెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





గృహనిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ను 7 వ తారీకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరిగే యాదవ విద్యార్థుల కెరీర్ గైడెన్స్ కార్యక్రమంనకు ఆహ్వానించిన శ్రీ కృష్ణ యాదవ సేవాసమితి కృష్ణా జిల్లా కమిటీ సభ్యులు...

–విజయవాడ, జూన్ 5 (వార్తాప్రభ) :

# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

–భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి.సుబ్బారావు

**జి. కొండూరు (వెలగలేరు),జూన్ 5 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అనీ,భవిష్యత్ తరాలకు భద్రతకు మొక్కలు నాటడం తప్పనిసరి అని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి.సుబ్బారావు అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జి. కొండూరు మండలంలోని వెలగలేరు గ్రామ శివారు మినీ వ్యవసాయ మార్కెట్ యార్డులో భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.కిసాన్ మోర్చా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అసమాన వర్షపాతం, భూగర్భ జలాల క్షీణత మరియు కాలుష్యం వంటి సమస్యలు మానవాళికి సవాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.భారతీయ సంస్కృతి లో ప్రకృతిని దైవస్వరూపంగా భావించి సంరక్షించే సంప్రదాయం ఉందని, చెట్లు, నదులు మరియు ప్రకృతి సంపదలను కాపాడుకోవడం ద్వారా మాత్రమే రాబోయే తరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించగలమని అన్నారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, "మిషన్ లైఫ్ (లిఫెస్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ )", స్వచ్ఛ భారత్ అభియాన్, గ్రీన్ ఇండియా మిషన్, నమామి గంగే వంటి కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తోందని తెలిపారు.ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాల ని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, వర్షపు నీటి నిల్వ పద్ధతులను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ లేకపోతే వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ మరియు మానవ జీవనం తీవ్ర ప్రభావానికి గురవుతాయని హెచ్చరించారు."ఒక్క చెట్టు -- లక్షల ప్రాణాలకు ఆధారం, ఒక్క సంకల్పం -- పచ్చని భవిష్యత్తుకు మార్గం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందు కు రావాలని వై.వి.సుబ్బారావు పిలుపు నిచ్చారు.



పర్యావరణ పరిరక్షణ ప్రతి వ్యక్తి జీవితంలో భాగం కావాలి :కొల్లి నాగేశ్వరరావు ..

పర్యావరణ పరిరక్షణ ప్రతి వ్యక్తి జీవితంలో భాగం కావాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతా ల్లో చెట్ల పెంపకం, నీటి సంరక్షణ మరియు ప్రకృతి వనరుల పరిరక్షణకు ప్రతి రైతు, ప్రతి కుటుంబం బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.అలాగే వాతావరణ మార్పుల ప్రభావం వ్యవసాయంపై తీవ్రంగా పడుతున్న నేపథ్యంలో రైతులు పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులను అవలంబించి, భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించేందుకు ముందుకు రావాలని కొల్లి నాగేశ్వరావు కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి. వెంకటే శ్వరరావు, బిజెపి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్, బిజెపి ఎన్టీఆర్ జిల్లా ఐటీ కన్వీనర్ కుమార్, వెలగలేరు సొసైటీ అధ్యక్షులు మంచినేని రాజశేఖర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, కార్యదర్శులు రంగారావు, శ్రీనివాసరావు, ఏ ఎం సి మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, మాజీ జడ్పిటిసి కాజ బ్రహ్మయ్య, వెలగలేరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిరుమామిళ్ల రవి, కంతేరు కిషోర్, స్థానిక బీజేపీ నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువత మరియు గ్రామ ప్రజలు, ముత్యాలంపాడు ఉపాధి హామీ పథకం సిబ్బంది, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ కాకినాడ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికులు

● పర్యావరణ ప్రేమికులను ఆలోచింపచేసిన "ఆకాశవాణి గాయకుడు రాజబాబు" ప్రబోధాత్మక చైతన్య గీతిక





**కాకినాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్,కాకినాడ స్టార్స్ అధ్యక్షులు ఇందుగుల ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రముఖ సమాజ సేవకులు బాదం బాలకృష్ణ మొక్కలు నాటడం జరిగింది. తదుపరి ఎంతోమంది ప్రకృతి ప్రేమికులు కూడా విరివిగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హాజరైన టి.వి మరియు ఆకాశవాణి గాయకులు, రచయిత కరక రాజుబాబు పర్యావరణానికి అతి ముఖ్యమైన వృక్షాల ప్రాముఖ్యతను వివరిస్తూ, భూమ్మీద త్యాగ గుణానికి,దాన గుణానికి తరువులే గురువులని ఉద్బోధిస్తూ, వృక్షో రక్షతి రక్షితః అన్న నినాదంతో స్వీయ రచనలో హృద్యంగా ఆలపించిన ప్రభోదాత్మక చైతన్య గీతం ,హాజరైన జనాన్ని ఆకట్టుకొని,కార్యోన్ముఖులను జేసింది. అనంతరం లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఇందుగుల ప్రసాద్ నాయుడు ,లయన్ సభ్యులు నమఃశివాయ ,వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ మొదలగు ప్రముఖులు, గాయకులు కరక రాజుబాబు ను అభినందిస్తూ , దుశ్శాలువను కప్పి సన్మానించారు.

# పర్యావరణ పరిరక్షణకు సైకిల్ ప్రయాణమే ఉత్తమ మార్గం



**హనుమాన్ జంక్షన్,జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించి ఆచరణలో పెట్టాలని బాపులపాడు మండలం తెలుగు రైతు ఉపాధ్యక్షులు మేడికొండ సూర్యప్రకాశరావు పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతిని రక్షిస్తేనే భవిష్యత్తు సురక్షితం అవుతుంది. పర్యావరణ పరిరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, మన మనుగడకు అవసరం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధికి అనుగుణంగా, మోటార్ సైకిళ్లు మరియు ఇతర ఇంధన వాహనాల వినియోగాన్ని తగ్గించి, సాధ్యమైనంత వరకు సైకిల్‌పై ప్రయాణం చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. సైకిల్ వినియోగం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గడంతో పాటు ఇంధన పొదుపు జరుగుతుందని, వ్యక్తిగత ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి వ్యక్తి రోజువారీ జీవితంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు గొప్ప సహకారం అందించవచ్చని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. రానున్న తరాలకు స్వచ్ఛమైన, హరితమయమైన వాతావరణాన్ని అందించడం మనందరి కర్తవ్యమని ఆయన అన్నారు. "ఒక్క మొక్క నాటుదాం... సైకిల్‌పై ప్రయాణిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మేడికొండ సూర్యప్రకాశరావు పిలుపునిచ్చారు.

# ముంజలూరు హైస్కూల్లో మొక్కలు నాటిన ఎంఈఓ 1 ఆదినారాయణ.....



**కృత్తివెన్ను,జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అటవీ పర్యావరణ శాఖామాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ డైరెక్టర్ పి స్రవంతి ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా సమన్వయకర్త కే కృష్ణవేణి సూచనలతో బంటుమిల్లి మండలం ఎంఈఓ1 బి ఆదినారాయణ జడ్పీహెచ్ఎస్ స్కూల్ ముంజలూరు నందు శు క్రవారం మొక్కలు నాటడం జరిగింది స్వచ్ఛమైన గాలి పరిశు భ్రమైన నీరు పచ్చని చెట్లు మన జీవనాధారాలు, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సురక్షితమైన వాతావరణమే అందించటం మనందరి బాధ్యత, ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించే సంకల్పం చేయాలిఅని, పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు ప్రతి పౌరుడు కర్తవ్యం అని ఈ సందర్భంగా ఎంఈఓ బి ఆదినారాయణ తెలియజేశారు

# నాగావంశం సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా బేవర చంద్రరావు





**హనుమాన్ జంక్షన్,జూన్ 5 (వార్తాప్రభ) :** నాగావంశం సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా బేవర చంద్రరావు ని అభినందిస్తూ విజయవాడ రోడ్డు లోని. వినాయకుని ఆలయం వద్ద వారి నివాస ఆవరణంలో ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమానికి కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాలనుంచి భారీ ఎత్తున నాగవంశానికి చెందిన వారందరు పాల్గొన్నారు. ఈ అభినందన సభకు ముఖ్య అధితులుగా గన్నవరం నియోజకవర్గం జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుభోతు రమణారావు,ఇతర నాగావంశం సంఘ రాష్ట్ర నాయకులు పాల్గొని బేవార చంద్రరావు ని కృష్ణాజిల్లా నాగావంశం అధ్యక్షునిగ ప్రమాణ చేపించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో నాగవంశం ప్రధాన కార్యదర్శి రాబిల్లి శ్రీను, జిల్లా కోశాధికారి నల్లి రామరాజు, హనుమాన్ జంక్షన్ టౌన్ పార్టీ జనసేన ప్రెసిడెంట్ షేక్. అహ్మద్, చంద్రరావు కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొని చంద్రరావు కు, జిల్లా నాగావంశం సంఘ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేసారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరించే బిఎల్ఓ లను సస్పెండ్ చేస్తా....

–హెచ్చరించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**పెడన,జూన్ 5 (వార్తాప్రభ) :** ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ ఆషామాషీగా తీసుకుం టున్నారని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తానని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బిఎల్ఓ లను హెచ్చరించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నియోజకవర్గ కేంద్రమైన పెడనలోని మున్సిపల్ కార్యాలయంలోనీ కమిషనర్ ఛాంబర్ లో బూతు స్థాయి అధికారులతో (బిఎల్. ఓ లు) సమా వేశం నిర్వహించి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం పెడన మున్సిపాలిటీ పరిధిలో కేవలం 66 శాతం ఓటర్ల జాబితా మ్యాపింగ్ అయిందని కనీసం 95 శాతానికి వెంటనే చేరుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పెడన మున్సిపాలిటీలో కేవలం 9 మంది బి ఎల్ ఓ లు మాత్రమే కొంత మ్యాపింగ్ పనులు చేశారని 21 మంది ఒకటి కూడా చేయలేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. అసలు బిఎల్వోలు నోటీసులు ఇవ్వడం గాని ఎన్యూమ రేషన్ పత్రాలు ఇవ్వడం గానీ ప్రయత్నం చేసినట్లుగా కూడా కనబడుట లేదన్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే బి ఎల్ ఓ లను సస్పెండ్ చేయక తప్పదని ఉద్యోగాలు పోతాయని హెచ్చరించారు ఎన్నికలలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ( ఎస్ ఐ ఆర్) కు చాలా ముఖ్యమైనదన్నారు. అప్పగించిన విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కలెక్టర్ గా తాను బి ఎల్ ఓ లతో ప్రత్యేకించి టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడం సహించరానిదన్నారు. కలెక్టర్ సూచనలు ఖాతరు చేయరా అని గట్టిగా ప్రశ్నించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం ఆర్డిఓ ఎన్నికల ఈఆర్వో సాంబశివరావు పెడన మున్సి పల్ కమిషనర్ ఏ ఈ ఆర్ వో కొండయ్య పెడన తహసిల్దారు వహీదా పలువురు బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# రూ.72.42 కోట్లతో ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి

**శాసనసభ్యులు వనమాడి**



**కాకినాడ, జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా రూ.72.42 కోట్లతో కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి చేస్తున్నట్లు సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. ఈ పథకం కింద నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 పద్ధతిలో స్మార్ట్, ఇంటిగ్రేటెడ్ ఫిషింగ్ హార్బర్ అత్యధికంగా నిర్మించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి మత్స్యశాఖ ద్వారా ప్రణాళికలు తయారు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేశామన్నారు. నేడు ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి రూ.72.42 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు నగర ప్రజలు, మత్స్యకారులు తరపున వనమాడి కృతజ్ఞతలు తెలిపారు.

# గురుకులాల్లో అనంత అరణ్య వనం

**కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ బుద్ధప్రసాద్**



**అవనిగడ్డ: జూన్ 5(వార్తాప్రభ ప్రతినిధి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చల్లపల్లి, మోపిదేవి గ్రామాల్లోని గురుకుల పాఠశాలల్లో అనంత అరణ్య వనం కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు.చల్లపల్లి గురుకుల పాఠశాల ఆవరణలో 25 సెంట్ల విస్తీర్ణంలో రూ ఐదు లక్షల వ్యయంతో 1625 మొక్కలు , మోపిదేవి గురుకులంలో రూ 3.30లక్షలతో 15 సెంట్ల విస్తీర్ణంలో 915 మొక్కలు బహుళ వరుసల విధానంలో పెంచేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు బుద్ధప్రసాద్ తెలిపారు.పాఠశాలల ఆవరణలో స్వచ్ఛమైన గాలి , ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు.గురుకులాల ఆవరణలో నిర్దేశిత ప్రదేశంలో మొక్కలు నాటి కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం చల్లపల్లి ప్రభుత్వ వైద్య శాల ఆవరణలో మొక్కలు నాటారు.తదుపరి ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికార అనధికార ప్రముఖులు, పలువురు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# మునిపెడ- సీతనపల్లి ఆర్ అండ్ బి రోడ్ లో ఆక్రమణలు తొలగించండి...

**పి జి ఆర్ ఎస్ లో నీలిపూడి గ్రామస్తులు అర్జీ....**



**కృత్తివెన్ను జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇటీవల మునిపెడ నుంచి సీతనపల్లి వరకు వేసిన ఆర్ డబి రోడ్ మీద సీతనపల్లి ప్రధాన మలుపు వద్ద రోడ్ కి ఇరువైపుల ఆక్రమించి రవాణా సౌకర్యానికి ఆటంకం కలిగించటమే కాకుండా అడిగితే కొట్టటానికి వస్తున్నారు.అని ఈ విషయాన్ని స్థానిక అధికారులకు ఎన్ని సార్లు మోరపెట్టుకున్న ఫలితం లేదు. ఈ ఆటంకం వల్ల ఎన్నో రోజులుగా బస్ సౌకర్యం లేని మాకు పోరాడి బస్ వేయించుకున్నాం. కానీ ఆ బస్ సౌకర్యం ఆపేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ బాలాజీ తెలియచేసి తగిన చర్యలు తీసుకుని ప్రజా రవాణాకి ఇబ్బందులు కలగకుండా చేస్తారని విన్నవించుకుంటం జరిగింది.

# ఘనంగా పర్యావరణ దినోత్సవం





**పెనుగంచిప్రోలు ,జూన్ 5 ( వార్త ప్రభ )** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పెనుగంచిప్రోలు మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో స్వామి పుల్లయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్క బాబురావు ఆధ్వర్యంలో పాఠశాలలో పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది . అలాగే పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ కార్యాలయం లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయం నందు మొక్కలు నాటడం జరిగింది,ఈ కార్యక్రమంలో పంచాయతీ స్పెషల్ ఆపిసర్ సుభారావు, పంచాయతీ కార్యదర్శి జీ. శ్యాం కుమార్, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వేగినటి వెంకటరమణ సి ఆర్ ఎం టి జొన్నలగడ్డ చిన్న గోపాలరావు మరియు అంగన్వాడీ కార్యకర్తలు,పాఠశాల విద్యార్థులు పంచాయతీ సిబ్బంది,పాల్గొనడం జరిగింది...

# అమలాపురం మలబార్ గోల్డ్ డ డైమండ్స్ లో మైన్ డైమండ్ షో ప్రత్యేక ప్రదర్శన

**అందుబాటులో ఆకర్షణీయమైన డిజైన్లు**

**అమలాపురం జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అమలాపురం షోరూంలో నిర్వహిస్తున్న మైన్ డైమండ్ షో కు వినియోగదారుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా వజ్రాభరణాల ప్రత్యేక ప్రదర్శనను కస్టమర్ల చే ఘనంగా లాంచ్ చేయడం జరిగింది.ప్రదర్శనలో భాగంగా కస్టమర్ల కోసం అద్భుతమైన డైమండ్ కలెక్షన్లు, ఆకర్షణీయమైన డిజైన్లు అందుబాటులో ఉంచారు. డైమండ్స్ ఆభరణాలపై ప్రత్యేక ఆఫర్లు ప్రకటించారు.ఈ షో సందర్భంగా వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు ఆఫర్ అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్లు జూన్ 9, 2026 వరకు అందుబాటులో ఉంటాయని స్టోర్ డైరెక్టర్ అభిన్ పి పి శుక్రవారం పేర్కొన్నారు.వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# ఘనంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం



**కిర్లంపూడి జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కిర్లంపూడి మండలం రామకృష్ణాపురంగ్రామం లో సత్తమ్మ తల్లి గుడి దగ్గర, కిర్లంపూడి లో విజ్ఞానపతి స్కూల్లో, ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బిజెపి నాయకులు అందరూ మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తితో , బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారు, జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాల మేరకు, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మ సూచనల మేరకు కిర్లంపూడి మండలంలో ఈ రోజున పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.మండల అధ్యక్షులు రాజబాబు మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణ లో భాగంగా మనమందరము కూడా ప్రయత్నం పూర్వకంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్లాస్టిక్ రహిత సమాజానికి తోడ్పాటునందిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించాలని మనవి చేసుకుంటూ మరీ ముఖ్యంగా మొక్కలు నాటడం వలన వాతావరణంలోని ఉష్ణోగ్రత శాతాన్ని సగానికి తగ్గించవచ్చని ఉష్ణోగ్రత సమతుల్యతకు చెట్లు తోడ్పాటునందిస్తాయని తెలియజేస్తూ, చెట్లను నాటడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించి చెట్ల ద్వారా వచ్చే స్వచ్ఛమైనటువంటి గాలితో ఆరోగ్యకరమైన వాతావరణంలో మన జీవన ప్రయాణాన్ని కొనసాగించవచ్చని,చెట్లను పెంచడం ద్వారా వన సంపదను పెంచుకోవచ్చని, ఆ వన సంపద పెరగడం ద్వారా సమయానుకూలంగా వర్షాలు పడి పాడి పంటలు సమృద్ధిగా అందుతాయని చెట్లు మన జీవన ప్రయాణంలో భాగస్వామ్యమని అటువంటి చెట్లను పెంచడమే లక్ష్యంగా మన కిర్లంపూడి ని వన కిర్లంపూడి గా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో మన ఊరి క్షేమం కోసం మన వంతు ప్రయత్నం గా మొక్కలు నాటుదాం, అనే ఆశయంతో ఈ సంవత్సరం కిర్లంపూడి మండలంలో 500 నుండి 1000 మొక్కలు నాటే కార్యక్రమానికి ఈ రోజున ఈ మొక్కలు నాటడం ద్వారా శ్రీకారం చుడుతూ, మొక్కలు నాటడమే కాకుండా వాటి రక్షణకు సేఫ్టీ గ్రిల్స్ ని ఏర్పాటు చేసి వాటిని సంరక్షించేటటువంటి బాధ్యతను కూడా ఈ మండలంలో ఉన్నటువంటి ఉన్నతాధికారుల తోడ్పాటు తీసుకోవడం జరుగుతుందని, మన కిర్లంపూడి ని వన కిర్లంపూడిగా తీర్చిదిద్దేటివంటి కార్యక్రమంలో మన కిర్లంపూడి మండల వాస్తవ్యులందరూ భాగస్వామ్యులై ప్రతి ఇంటి నుండి ప్రతి కుటుంబం నుండి ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు నాడు ఏదో చేద్దాం అని కాకుండా అమ్మ పేరు మీద ఒక మొక్క నాటాలని, అలాగే మన కుటుంబాలలో బారసాల జరిగిన, షష్టి పూర్తి జరిగిన, పెళ్లిరోజు జరిగిన ఏ శుభ కార్యక్రమమైన మొక్కలునాటి మన కిర్లంపూడి న్ని వన కిర్లంపూడి గా తీర్చిదిద్ది భావితరానికి కాలుష్య రహిత వాతావరణాన్ని అందించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కిర్లంపూడి మండలం ప్రజలందరికి విజ్ఞప్తి చేసుకుంటూ, కిర్లంపూడి మండలం అభివృద్ధి లక్ష్యంగా సేవే ధర్మంగా పని చేయడమే మా ఎజెండా అని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాను. భారత్ మాతాకు జై. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనేటి శ్రీనివాస్ రావు , మండల ఉపాధ్యక్షురాలు తణుకు మంగతాయారు, మండల అధ్యక్షులు బుద్ధ పెద్దకాపు, పెండ్యాల నాగేశ్వరరావు, విజ్ఞాన భారతి స్కూల్ ప్రిన్సిపాల్ గాడి శ్రీనివాసరావు, టీచర్స్, సిబ్బంది, పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బొంగులకుంటలో ఘనంగా 'అమ్మ పేరుతో ఒక మొక్క' కార్యక్రమం

**ఉద్యానవనంలో మొక్కలు నాటిన మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు**

**బాచుపల్లి, జూన్ 5, (వార్తాప్రభ)** : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బొంగులకుంట ఉద్యానవనంలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పవిత్రమైన పిలుపు 'అమ్మ పేరుతో ఒక మొక్క' (ఏక్ పేడ్ మా కే నామ్) కార్యక్రమంలో భాగంగా ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో పర్యావరణ ప్రేమికులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో ఇందులో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు పర్యావరణ ప్రేమికులతో కలిసి ఉద్యానవన ఆవరణలో పలు రకాల నీడను ఇచ్చే, పూల మొక్కలను నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రకృతిని కాపాడుకోవడమంటే మనల్ని మనం కాపాడుకోవడమేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు జన్మనిచ్చిన అమ్మను ఎంతగా ప్రేమిస్తారో, అదే రీతిలో ప్రకృతిని కూడా ప్రేమించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించిందన్నారు. అందువల్లే ఈ రోజు పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ తల్లిపై




ఉన్న గౌరవంతో ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం హర్షణీయమన్నారు. నాటిన ప్రతి మొక్కను కేవలం నాటడంతోనే సరిపెట్టకుండా, అవి పెద్ద వృక్షాలుగా మారేంతవరకు వాటికి నీళ్లు పోసి సంరక్షించాల్సిన బాధ్యతను కాలనీవాసులు, యువత తీసుకోవాలని ఆమె కోరారు. రాబోయే తరాలకు చల్లటి గాలిని, పచ్చటి వాతావరణాన్ని అందించడమే మనం ఇచ్చే నిజమైన కానుక అని స్పష్టం చేశారు. ఈ హరిత కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు, స్థానిక కాలనీ పెద్దలు, మహిళలు మరియు యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పర్యావరణాన్ని కాపాడతామని ఉమ్మడిగా ప్రతిజ్ఞ చేశారు.

## ప్రజల కష్టాలు వింటూ భరోసా ఇస్తూ. ......

# దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ఎం.పి. ఈటల రాజేందర్ పర్యటన.

**చర్చి గాగిల్లాపూర్ సర్వే నంబర్ 214 లో తాగునీటి సమస్యపై నడికట్ల రోజా ఆధ్వర్యంలో వినతి**

**నాగులూరు వసతులపై ప్రజా ఆగ్రహం: పేరుకే మహానగర పాలక సంస్థ.. పల్లెటూరి కంటే దారుణం!**

**దుండిగల్, జూన్ 5, (వార్తాప్రభ)** : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ గ్రామాలు మరియు తండాలలో ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. దుండిగల్ తండా, చర్చి గాగిల్లాపూర్, గాగిల్లాపూర్ గ్రామం మరియు నాగులూర్ గ్రామాల్లో పర్యటించిన వీరు, ప్రజలతో నేరుగా మమేకమై వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు.దుండిగల్ తండా లో స్థానికంగా ఉన్న పరిశ్రమల వల్ల వస్తున్న కాలుష్యం ప్రజల ప్రాణాల మీదకు తెస్తోందని, గాలి, నీరు పూర్తిగా కలుషితమై రోగాల బారిన పడుతున్నామని తండా ప్రజలు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే చర్చి గాగిల్లాపూర్ సర్వే నంబర్ 214 లో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను మేడ్చల్ జిల్లా బిజెపి దుండిగల్ మున్సిపల్ ఉపాధ్యక్షురాలు నడికట్ల రోజా ఆధ్వర్యంలో అధికారుల మరియు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు సరిపడా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గాగిల్లాపూర్ గ్రామంలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు కనీస వైద్యశాల సౌకర్యం లేదని, తక్షణమే వైద్యశాల ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు.నాగులూరు లో ఇక్కడి సమస్యలపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో అంతర్గత రహదారులు, కొత్త రేషన్ దుకాణం, మురుగునీటి పారుదల వ్యవస్థ, స్మశాన వాటిక మరియు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని వివరించారు. పేరుకే తమ గ్రామాన్ని మహానగర పాలక సంస్థలో కలిపారు కానీ, కనీస వసతుల కల్పనలో సాధారణ పల్లెటూరి కన్నా దారుణంగా మార్చేశారని ప్రజలు ఎంపీ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలన్నింటినీ ఓపికగా విన్న ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాము నిరంతరం పోరాడతామని, ఉన్నతాధికారులతో మాట్లాడి వసతుల కొరతను తీరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన



కార్యదర్శి విఘ్నేష్ చారి, రాష్ట్ర ఎస్టీ మోర్చా నాయకులు శ్యామ్ రావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ గోనె మల్లారెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణ రెడ్డి, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి తురాయి భాను గౌడ్, ఉపాధ్యక్షురాలు నడికట్ల రోజా, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఆకుల మల్లేష్, దొడ్ల కృష్ణ, మలోత్ వెంకటేష్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, విజయ్ నాయక్, శ్రీనివాస్ నాయక్, భాస్కర్ నాయక్ లతో పాటు యువమోర్చా నాయకులు ఆకుల విజయ్, తలారి రాజ్ కుమార్, ఆకుల యశ్వంత్, గాగిల్లాపూర్ చిన్న, నవీన్, మధు, సాయి నాగులర్, విష్ణు యాదవ్, అనిల్, నాగేంద్ర బాబు, మధు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# చింతకోళ్ల గ్రామానికి త్రాగునీరు సరఫరా



**కోడూరు జూన్ 5 (వార్తా ప్రభ) :**కోడూరు మండలం మందపాకల శివారు చింతకోళ్ల గ్రామానికి శుక్రవారం ట్యాంకరుతో త్రాగునీరు సరఫరా చేశారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా చింతకోళ్ల గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్య తీర్చేందుకు ప్రతి రోజు త్రాగునీటిని ట్యాంకరుతో సరఫరా చేస్తున్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచన మేరకు జనసేన పార్టీ కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం రెండు వేళల ఎనిమిది వేల లీటర్ల త్రాగునీటిని అందిస్తున్నారు.

# విశ్రాంత వి.ఆర్.ఓ. నారాయణ మృతి..

**కోడూరు, జూన్ 5 (వార్తా ప్రభ) :**రామకృష్ణాపురం విఆర్వోగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన కందుల నారాయణరావు(74) అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.శనివారం కోడూరు లో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# మునిపెడ- సీతనపల్లి ఆర్ అండ్ బి రోడ్ లో ఆక్రమణలు తొలగించండి...

**పి జి ఆర్ ఎస్ లో నీలిపూడి గ్రామస్తులు అర్జీ....**

**కృత్తివెన్ను జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇటీవల మునిపెడ నుంచి సీతనపల్లి వరకు వేసిన ఆర్ డబి రోడ్ మీద సీతనపల్లి ప్రధాన మలుపు వద్ద రోడ్ కి ఇరువైపుల ఆక్రమించి రవాణా సౌకర్యానికి ఆటంకం కలిగించటమే కాకుండా అడిగితే కొట్టటానికి వస్తున్నారు.అని ఈ విషయాన్ని స్థానిక అధికారులకు ఎన్ని సార్లు మోరపెట్టుకున్న ఫలితం లేదు. ఈ ఆటంకం వల్ల ఎన్నో రోజులుగా బస్ సౌకర్యం లేని మాకు పోరాడి బస్ వేయించుకున్నాం. కానీ ఆ బస్ సౌకర్యం ఆపేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ బాలాజీ తెలియచేసి తగిన చర్యలు తీసుకుని ప్రజా రవాణాకి ఇబ్బందులు కలగకుండా చేస్తారని విన్నవించుకుంటం జరిగింది.ఘనంగా పర్యావరణ దినోత్సవం పెనుగంచిప్రోలు,జూన్ 5 ( వార్త ప్రభ ) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పెనుగంచిప్రోలు మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో స్వామి పుల్లయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్క బాబురావు ఆధ్వర్యంలో పాఠశాలలో పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది . అలాగే పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ కార్యాలయం లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయం నందు మొక్కలు నాటడం జరిగింది,ఈ కార్యక్రమంలో పంచాయతీ స్పెషల్ ఆపిసర్ సుభారావు, పంచాయతీ కార్యదర్శి జీ. శ్యాం కుమార్, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వేగినటి వెంకటరమణ సి ఆర్ ఎం టి జొన్నలగడ్డ చిన్న గోపాలరావు మరియు అంగన్వాడీ కార్యకర్తలు,పాఠశాల విద్యార్థులు పంచాయతీ సిబ్బంది,పాల్గొనడం జరిగింది...

# టిడిపి పార్టీ కార్యాలయం కు సైకిల్ పై పాతర్ల రమేష్



**మంగళగిరి, జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి పట్టణంలో బైపాస్ నుండి మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు సైకిల్ పై శుక్రవారం ఉదయం వచ్చిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్.తాడేపల్లి నుండి మధ్య మధ్యలో ప్రజలతో కార్యకర్తలతో వారి సమస్యలపై తెలుసుకుంటూ, వారితో మాట్లాడుతూ సైకిల్ పాతర్ల రమేష్ రాష్ట్ర పార్టీ కార్యాలయంకు చేరుకున్నారు.

# పర్యావరణాన్ని కాపాడాలి

**బిజెపి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి**



**ఇబ్రహీంపట్నం, జూన్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి):** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని బీజేపీ కొండపల్లి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన పక్షోత్సవాల సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మొక్కలు నాటారు. కొండపల్లి పట్టణ పరిధిలోని ఏ కాలనీ రైతు బజార్, ఖిల్లా రోడ్డు పీహెచ్ సీ ఆవరణలో, కొండపల్లి పోలీస్ ఔట్ పోస్టు ఆవరణలో మొక్కలు నాటి ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శులు దాము భవాని, సేనాపతి నాగమణి, అద్దేపల్లి ఆంజనేయులు, జిల్లా, మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు.